


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | ఆదివారం | 02.08.2026 | సంపుటి: 3 | సంచిక: 180 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | SUNDAY | 02.08.2026 | VOLUME : 3 | ISSUE : 180 | PAGES: 8 | COST: 2/- |

## తలసరి ఆదాయంలో గణనీయ వృద్ధి..
# తెలంగాణ అభివృద్ధి జోరు: సీఎం




- పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో రాష్ట్ర ప్రగతి
- 2025-26లో తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరిందని వెల్లడి
- ఏడాదిలోనే 10.23 శాతం వృద్ధి నమోదు
- సుపరిపాలన, ఆర్థిక క్రమశిక్షణతో విజయమన్న రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 1

కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ అభివృద్ధి మరింత వేగం అందుకుందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. సరైన విధానాలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పనతో రాష్ట్రం దేశంలోనే వేగంగా అభివృద్ధి

మిగతా 2వ పేజీలో..




# కేబినెట్ విస్తరణకు బ్రేక్

- ఢిల్లీ చర్చల తర్వాత మంత్రి పదవులపై హైకమాండ్ నిరీక్షణ.. ఆశావహులకు నిరాశ
- తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ప్రస్తుతానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వని కాంగ్రెస్ అధిష్ఠానం
- ఢిల్లీలో మూడు రోజుల చర్చల అనంతరం పాలనపైనే దృష్టి పెట్టాలని నేతలకు సూచన
- ఖాళీ బెర్తుల భర్తీ చేస్తే అసంతృప్తి పెరిగే అవకాశం ఉందనే అంచనా
- సీనియర్లు, యువ ఎమ్మెల్యేల మధ్య మంత్రి పదవుల పోటీతో క్లిష్టమైన సమీకరణాలు
- ప్రతి 45 రోజులకు సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించాలని ఆదేశం
- స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలపై దృష్టి పెట్టాలని హైకమాండ్ సూచన

హైదరాబాద్, ఆగస్టు 1:

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గ విస్తరణపై నెలకొన్న ఉత్కంఠకు ప్రస్తుతానికి తెరపడినట్లైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్రానికి చెందిన ముఖ్య నాయకులు ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో నిర్వహించిన వరుస సమావేశాల్లో కేబినెట్ విస్తరణ అంశం చర్చకు వచ్చినప్పటికీ, ఈ దశలో ఎలాంటి మార్పులు చేపట్టవద్దని పార్టీ పెద్దలు నిర్ణయించినట్లు సమాచారం. దీంతో మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్న పలువురు ఎమ్మెల్యేలకు నిరాశ ఎదురైంది.

**అసంతృప్తికి అవకాశం ఇవ్వొద్దన్న నిర్ణయం**

ప్రస్తుతం ఖాళీగా ఉన్న మంత్రి పదవులను భర్తీ చేయడం లేదా శాఖల మార్పులు చేపట్టడం వల్ల పార్టీలో కొత్త అసంతృప్తికి తావిచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఇతర రాష్ట్రాల్లో ఎదురైన

మిగతా 2వ పేజీలో..



## క్రిమినల్ వేస్ట్ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో దుమారం

- ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలంటూ ప్రతిపక్షాల డిమాండ్
- జెన్-జీ అసంతృప్తిని ఉద్యమంగా మలిచే ప్రయత్నాలు
- సామాజిక మాధ్యమాల్లో హ్యాష్‌ట్యాగ్‌లు, మీమ్‌లతో ప్రతిస్పందన
- విద్యా సంస్కరణల కోసమే వ్యాఖ్యలు చేశామని కాంగ్రెస్ వివరణ

2

## హైడ్రా పనితీరుపై సీఎం ప్రశంసలు..

- చెరువుల పునరుద్ధరణకపై అభినందనలు
- ఉప్పల్ నల్ల చెరువు పునరుజ్జీవనంపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి
- హైడ్రా అధికారులు, సిబ్బంది సేవలను కొనియాడిన రేవంత్ రెడ్డి

2



## జెన్‌జీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం: కేటీఆర్

- ఢిల్లీ ఉద్యమం కేంద్రాన్ని స్పందించేలా చేసిందని వ్యాఖ్య
- యువత శక్తిని తక్కువ అంచనా వేయొద్దని సూచన
- సోషల్ మీడియానే మార్పుకు ప్రధాన వేదిక అని అభిప్రాయం
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ స్పందించాలని డిమాండ్

2



2

## పప్పు, పామాయిల్ సాగుపై దృష్టి పెట్టాలి: గవర్నర్

- హార్టికల్చర్ అభివృద్ధి చర్యలను ప్రశంసించిన శివ ప్రతాప్ శుక్ల

## ప్రాణదాతగా హైదరాబాద్ మెట్రో..

- 25 నిమిషాల్లో అవయవాల తరలింపు
- గ్రీన్ ఛానెల్‌తో గుండె, ఊపిరితిత్తుల అత్యవసర రవాణా
- గచ్చిబౌలి నుంచి సికింద్రాబాద్‌కు వేగంగా చేరిన అవయవాలు
- 14 కిలోమీటర్ల ప్రయాణం కేవలం 25 నిమిషాల్లో పూర్తి
- అత్యవసర వైద్య సేవలకు పూర్తి సహకారం అందిస్తామని మెట్రో అధికారులు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 1

అత్యవసర అవయవ మార్పిడి కోసం హైదరాబాద్ మెట్రో మరోసారి ప్రాణదాతగా నిలిచింది. గచ్చిబౌలిలోని ఆసుపత్రి నుంచి సికింద్రాబాద్‌లోని మరో ఆసుపత్రికి గుండె, ఊపిరితిత్తులను ప్రత్యేక గ్రీన్ ఛానెల్ ద్వారా కేవలం 25 నిమిషాల్లో సురక్షితంగా





## తెలంగాణ రైతాంగం జీవనాడి ఎస్సారెస్పీ: ఉత్తమ్ కుమార్ రెడ్డి

- ఎస్సారెస్పీ పూడికతీతకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం
- రెండు రోజుల్లో సాగునీటి విడుదలపై నిర్ణయం
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ
- రైతులకు సాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ

నిజామాబాద్, ఆగస్టు 1

శ్రీరాంసాగర్ (ఎస్సారెస్పీ) ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి జీవనాడిగా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టును సందర్శించి జలాశయ పరిస్థితిని పరిశీలించిన ఆయన, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని

మిగతా 3వ పేజీలో..

## ఉత్తర తెలంగాణ రైతులకు సాగునీరే లక్ష్యం: ఉత్తమ్

- గోదావరి జలాల వినియోగంపై సమగ్ర అధ్యయనం చేస్తున్న ప్రభుత్వం
- ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రుల బృందం
- కాళేశ్వరం బ్యారేజీలపై మంత్రుల విమర్శలు

3

## అసెంబ్లీలో విద్వేష ప్రసంగాలకు చెక్..



- స్పీకర్ ఛాంబర్‌లో కమిటీ కీలక భేటీ
- విద్వేష ప్రసంగాల నియంత్రణ బిల్లుపై విస్తృత చర్చ
- వర్షాకాల సమావేశాల ముగిసేలోపు నివేదిక సమర్పణకు కసరత్తు
- భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా చట్టం: పొన్నం

హైదరాబాద్, ఆగస్టు 1

శాసనసభలో విద్వేషపూరిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలను నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకురానున్న చట్టానికి సంబంధించి కసరత్తు ముమ్మరమైంది. ఈ నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో సెలెక్ట్ కమిటీ చైర్మన్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించారు. సమావేశానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు కమిటీ సభ్యులు హాజరై బిల్లుకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. విద్వేష ప్రసంగాల


మిగతా 2వ పేజీలో..

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశ..

- రూ.18 వేల కోట్ల ప్రాజెక్టులకు మోదీ శ్రీకారం
- భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు అభివృద్ధి రన్‌వే అవుతుందన్న ప్రధాని
- స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో కీలక మైలురాయిగా అభివర్ణన



2




4

## కేరళను ముంచెత్తిన వర్షాలు..



## పరీక్షల అక్రమాలపై మరింత ఉక్కుపాదం..

- నవరణ చట్టానికి రాష్ట్రపతి ఆమోదం
- పేపర్ లీకేజీల నిరోధానికి కఠిన నిబంధనలు అమలు
- పార్లమెంట్ ఆమోదం అనంతరం చట్టంగా మారిన సవరణ బిల్లు
- వ్యవస్థీకృత నేరస్తులకు పదేళ్ల వరకు జైలు, రూ.50 లక్షల జరిమానా

4

# తలసరి ఆదాయంలో గణనీయ వృద్ధి.. తెలంగాణ అభివృద్ధి జోరు: సీఎం

**మొదటిపేజీ తరువాయి**

చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే ఒక్కో వ్యక్తి ఆదాయం రూ.38,900 పెరిగిందని, ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు కావడం రాష్ట్ర ఆర్థిక బలోపేతానికి నిదర్శనమని చెప్పారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ సమర్థవంతమైన ప్రణాళికలు అమలు చేయడం, పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలన, ఆర్థిక క్రమశిక్షణతో అభివృద్ధి ఫలితాలను ప్రజలకు చేరవేస్తున్నామని తెలిపారు. గతంలో ఉన్న పరిపాలనా లోపాలను అధిగమించి ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు. ఇదే అభివృద్ధి వేగాన్ని కొనసాగిస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో మరింత ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

# కేబినెట్ విస్తరణకు బ్రేక్

**మొదటిపేజీ తరువాయి**

అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణలో ప్రభుత్వం స్థిరంగా పనిచేసేలా చూడటమే ప్రస్తుతం ప్రాధాన్యమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**క్లిష్టమైన సామాజిక సమీకరణాలు**

మంత్రి పదవుల కోసం పలువురు సీనియర్ ఎమ్మెల్యేలతో పాటు యువ నాయకులు కూడా పోటీలో ఉండటంతో సమీకరణాలు మరింత సంక్లిష్టంగా మారినట్లు తెలుస్తోంది. ప్రాంతీయ, సామాజిక, రాజకీయ సమతుల్యతను ఒకేసారి సాధించడం సవాల్‌గా మారడంతో, విస్తరణ నిర్ణయాన్ని వాయిదా వేయడమే ఉత్తమ మార్గమని అధిష్ఠానం భావించినట్లు సమాచారం.

**పాలనపైనే ప్రధాన దృష్టి**

ఢిల్లీ సమావేశాల్లో ప్రభుత్వ పనితీరు, సంక్షేమ కార్యక్రమాల అమలు, పార్టీ-ప్రభుత్వ సమన్వయంపై ప్రత్యేకంగా చర్చ జరిగినట్లు తెలిసింది. ప్రతి 45 రోజులకు ఒకసారి సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంపై దృష్టి సారించాలని నాయకత్వానికి సూచించినట్లు సమాచారం. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, ఓటర్ల నమోదు ప్రక్రియపై పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

**ఆశావహులకు స్పష్టమైన సంకేతం**

మంత్రి పదవుల కోసం ఎదురుచూస్తున్న నేతలకు ప్రస్తుతం నిరీక్షణ తప్ప మరో మార్గం లేదనే సంకేతాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం ఇచ్చినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రభుత్వం పనితీరును బలోపేతం చేయడం, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్ఠం చేయడంపైనే దృష్టి పెట్టాలని స్పష్టం చేయడంతో, తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గ విస్తరణ అంశం మరోసారి వాయిదా పడినట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అసెంబ్లీలో విద్వేష ప్రసంగాలకు చెక్..

**మొదటిపేజీ తరువాయి**

నియంత్రణతో పాటు ప్రతిపాదిత క్రైమ్ బిల్లులో పొందుపరచాల్సిన నిబంధనలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. శాసనసభలో సభ్యులు భావప్రకటనా స్వేచ్ఛను వినియోగించుకునే హక్కును కాపాడుతూనే, వ్యక్తిగత దూషణలు, విద్వేషాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలను నిరోధించేలా చట్టానికి రూపకల్పన చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

శాసనసభ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు బిల్లుకు సంబంధించిన పూర్తి నివేదికను సభకు సమర్పించాలని కమిటీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందుకోసం వచ్చే వారం మరోసారి సమావేశమై ముసాయిదాపై తుది చర్చలు జరపనున్నట్లు తెలిపారు.

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, న్యాయ నిపుణులు, సామాజిక వేత్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని బిల్లుకు తుది రూపు ఇవ్వనున్నట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ చట్టం ప్రజాప్రతినిధుల భావప్రకటనా స్వేచ్ఛను పరిమితం చేయడానికి కాదని, శాసనసభ గౌరవాన్ని కాపాడుతూ వ్యక్తుల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా చూడడమే ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

# కామన్వెల్త్ స్వర్ణ విజేతలకు సీఎం అభినందనలు

- **జాస్మిన్, ప్రీతి విజయాలు దేశానికి గర్వకారణమన్న రేవంత్**
- **యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్ష**
- **అంతర్జాతీయ వేదికపై మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు**
- **క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**

**హైదరాబాద్, ఆగస్టు 1**

గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకాలు సాధించిన భారత మహిళా బాక్సర్లు జాస్మిన్ లాంబోరియా, ప్రీతి పవార్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అభినందించారు. అంతర్జాతీయ వేదికపై భారత కీర్తిని చాటిన వారి ప్రదర్శన దేశానికి గర్వకారణమని కొనియాడారు. మహిళల 57 కిలోల విభాగంలో జాస్మిన్ లాంబోరియా, 54 కిలోల విభాగంలో ప్రీతి పవార్ స్వర్ణ పతకాలు గెలుచుకోవడం భారత బాక్సింగ్‌కు మరో గొప్ప విజయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భారత జెండాను ప్రపంచ వేదికపై రెపరెపలాడించిన ఈ ఇద్దరు క్రీడాకారిణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

జాస్మిన్, ప్రీతి ప్రదర్శించిన కృషి, పట్టుదల, అంకితభావం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి విజయాలు భావితరాల్లో క్రీడలపై ఆసక్తిని పెంచడంతో పాటు మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అంతర్జాతీయ పోటీల్లో ఇదే జోరు కొనసాగించి మరిన్ని పతకాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భారత క్రీడాకారులు ప్రపంచ వేదికపై మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# హైడ్రా పనితీరుపై సీఎం ప్రశంసలు..

**హైదరాబాద్, ఆగస్టు 1**

హైదరాబాద్‌లో చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు, జలవనరుల పునరుద్ధరణలో హైడ్రా చేపడుతున్న చర్యలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రశంసించారు. చెరువుల పునరుజ్జీవనంతో నగరం కొత్త రూపును సంతరించుకుంటోందని, ఈ మార్పు తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తోందని ఆయన సామాజిక మాధ్యమం ద్వారా పేర్కొన్నారు. ఉప్పల్ నల్ల చెరువు పునరుద్ధరణ కోసం శ్రమించిన హైడ్రా అధికారులు, సిబ్బందిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఆక్రమణలు, వ్యర్థాలతో దెబ్బతిన్న చెరువులను ప్రణాళికాబద్ధంగా శుభ్రపరచి మళ్లీ జీవం పోస్తుండటం అభినందనీయమని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకు మెరుగైన సహజ వనరులను అందించడంలో హైడ్రా కీలక బాధ్యత నిర్వహిస్తోందని కొనియాడారు.

చెరువుల సంరక్షణ అనేది కేవలం నీటి వనరులను కాపాడడం మాత్రమే కాదని, భవిష్యత్ తరాలకు భద్రమైన జీవన వాతావరణాన్ని అందించడమేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నగరంలోని ఆక్రమణలకు గురైన చెరువులను పరిరక్షించడంతో పాటు ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

హైడ్రా చేపడుతున్న చర్యలు హైదరాబాద్‌కు పర్యావరణపరంగా, అభివృద్ధి పరంగా కొత్త గుర్తింపును తీసుకొస్తున్నాయని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలను ఇదే వేగంతో కొనసాగించి నగర జలవనరులను పరిరక్షించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.

# క్రిమినల్ వేస్ట్ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో దుమారం

**హైదరాబాద్, ఆగస్టు 1**

తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల ఉద్యోగార్హతలు, నైపుణ్యాలపై చేసిన "క్రిమినల్ వేస్ట్" వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రతి ఏడాది లక్షకు పైగా ఇంజినీరింగ్ పట్టభద్రులు బయటకు వస్తున్నప్పటికీ ఉద్యోగాలకు అవసరమైన కనీస నైపుణ్యాలు కూడా చాలామందిలో కనిపించడం లేదని వ్యాఖ్యానించిన సీఎం మాటలను ప్రతిపక్షాలు యువతను అవమానించేలా ఉన్నాయని విమర్శిస్తున్నాయి. దీంతో ఈ అంశం రాజకీయంగా వేడెక్కింది.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి ముఖ్యమంత్రి విద్యార్థులు, ఉపాధ్యాయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించిన వారు, జెన్‌జీ విద్యార్థులు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేత ఈటల రాజేందర్ కూడా సీఎం వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వివరణ ఇవ్వాలని కోరారు. ఈ వివాదం సామాజిక మాధ్యమాల్లో మరింత వేగంగా విస్తరిస్తోంది. "మేము క్రిమినల్ వేస్ట్ కాము", "నవ తెలంగాణ నిర్మాతలం" వంటి హ్యాష్‌ట్యాగ్‌లతో పోస్టులు, మీమ్‌లు, షార్ట్ వీడియోలు విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి. వివాదాస్పద పదాలను నిరసన చిహ్నలుగా మలిచే డిజిటల్ ధోరణిని ప్రతిపక్షాలు రాజకీయంగా వినియోగించుకునే ప్రయత్నం చేస్తున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. యువతలో అసంతృప్తిని మరింత బలంగా ప్రతిబింబించేలా ఆన్‌లైన్ ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. మరోవైపు, ముఖ్యమంత్రి వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు సమర్థిస్తున్నారు. విద్యార్థులను అవమానించడం తమ ఉద్దేశం కాదని, నైపుణ్యాల కొరతతో ఉన్న విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరాన్ని మాత్రమే సీఎం ప్రస్తావించారని చెబుతున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యా విధానంలో సంస్కరణలు తీసుకొచ్చి ప్రాక్టికల్ శిక్షణ, విదేశీ భాషలు, అప్రెంటిస్‌షిప్‌కు ప్రాధాన్యం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరిస్తున్నారు. విద్యా వ్యవస్థలోని లోపాలను ప్రస్తావించే క్రమంలో ఉపయోగించిన పదజాలమే ఇప్పుడు రాజకీయ వివాదానికి కేంద్రబిందువైంది. ఒకవైపు ప్రతిపక్షాలు దీనిని యువత ఆత్మగౌరవ సమస్యగా ప్రచారం చేస్తుండగా, మరోవైపు ప్రభుత్వం ఇది విద్యా సంస్కరణలపై జరిగిన చర్చ మాత్రమేనని స్పష్టం చేస్తోంది. ఈ వివాదం రాజకీయంగా ఎంత వరకు ప్రభావం చూపుతుందనేది రానున్న రోజుల్లో తేలనుంది.



# జెన్‌జీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం: కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 1**

జెన్‌జీ యువత చేపట్టిన ఉద్యమం ప్రభావంతో కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. దేశ యువత శక్తిని ఎవరూ తక్కువ అంచనా వేయొద్దని, ఢిల్లీలో జరిగిన ఉద్యమం రాజకీయ వర్గాలకు కొత్త సందేశాన్ని ఇచ్చిందన్నారు. ఓ తెలుగు దినపత్రిక వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

జెన్‌జీ యువత ఢిల్లీలో చేపట్టిన ఆందోళనల దెబ్బకు ప్రధాని నరేంద్ర మోదీ అర్ధరాత్రి వీడియో విడుదల చేయాల్సి వచ్చిందని కేటీఆర్ అన్నారు. యువతతో తలపడటం ఎవరికీ మంచిది కాదని, వారు ఒకసారి ఉద్యమ బాట పట్టితే ప్రభుత్వాలనే కదిలించే శక్తి ఉందని పేర్కొన్నారు. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలకు భయపడే తరం జెన్‌జీ కాదని వ్యాఖ్యానించారు.

దేశ యువతలో దేశభక్తి, బాధ్యతా భావం లేదనే అభిప్రాయం తప్పని ఇటీవలి పరిణామాలు నిరూపించాయని కేటీఆర్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షాలు చేయలేని పనిని యువత చేసి చూపించిందని, వారి ఉద్యమం కొత్త రాజకీయ దిశను చూపిందని పేర్కొన్నారు. సంప్రదాయ రాజకీయాల కంటే భిన్నంగా యువత ఆలోచిస్తోందని అన్నారు.

సోషల్ మీడియా ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తోందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దానికి పరిమితులు విధించడం వాక్ స్వాతంత్ర్యానికి విరుద్ధమని చెప్పారు. సోషల్ మీడియా లేకుంటే ప్రభుత్వాల్లో చలనం వచ్చేదే కాదని, ప్రజల గొంతుకకు అదే ప్రధాన వేదికగా మారిందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాషపై కూడా కేటీఆర్ విమర్శలు చేశారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం ఉండాలని, ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జోక్యం చేసుకోవాలని కోరారు. మీడియాను ప్రభావితం చేసి ప్రజల్లో అభిప్రాయాలను మలచాలని ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నప్పటికీ, యువత ఉద్యమం అలాంటి రాజకీయ ధోరణులకు భిన్నమైన మార్పును తీసుకొచ్చిందని కేటీఆర్ అన్నారు.




# ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశ..

**విశాఖపట్నం, ఆగస్టు 1**

ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించిన ఆయన, ఇవి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త ఊపు తీసుకువస్తాయని పేర్కొన్నారు.

సభలో తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని, సింహాచలం అప్పన్న స్వామి, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు అర్పించారు. స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో నేటి కార్యక్రమం కీలక ఘట్టమని పేర్కొంటూ, రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ ప్రాజెక్టులు ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. కార్యక్రమంలో గిరిజన మహిళలు ప్రదర్శించిన థింసా నృత్యం తనను ఎంతగానో ఆకట్టుకుందని మోదీ చెప్పారు. ఒకేసారి వేలాది మంది గిరిజన మహిళలు ఈ నృత్యాన్ని ప్రదర్శించడం భారత సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వాన్ని కూడా అభినందించారు.



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా మారుతుందని ప్రధాని తెలిపారు. ఇది యువతకు ఉపాధి, పెట్టుబడులు, పారిశ్రామిక అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని పేర్కొన్నారు. గతంలో విమానాశ్రయాలకు ఒకే కుటుంబం పేర్లు పెట్టేవారని, తమ ప్రభుత్వం మాత్రం దేశానికి సేవలందించిన మహనీయుల పేర్లను గౌరవిస్తోందని చెప్పారు. భోగాపురం విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం గర్వకారణమని, ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రాణదాతగా హైదరాబాద్ మెట్రో..

**మొదటిపేజీ తరువాయి**

తరలించి అవయవ మార్పిడికి కీలక సహకారం అందించింది.

గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో దానం చేసిన గుండె, ఊపిరితిత్తులను సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి అత్యవసరంగా తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రహదారులపై ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని వైద్య బృందం మెట్రో అధికారులను సంప్రదించగా, వారు వెంటనే ప్రత్యేక గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. దీంతో సుమారు 14 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 25 నిమిషాల్లో పూర్తి చేసి అవయవాలను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చారు. సమయానికి అవయవాలు చేరడంతో మార్పిడి ప్రక్రియకు అవసరమైన కీలక సమయం ఆదా అయింది.

భవిష్యత్తులో కూడా ఇలాంటి అత్యవసర వైద్య అవసరాలు, ప్రాణ రక్షణ కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని హైదరాబాద్ మెట్రో అధికారులు తెలిపారు. సమయస్ఫూర్తితో స్పందించి అవయవాల రవాణాను విజయవంతం చేసిన మెట్రో సిబ్బందిపై వైద్య వర్గాలు, ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

# పప్పు, పామాయిల్ సాగుపై దృష్టి పెట్టాలి: గవర్నర్

- **దిగుమతుల భారం తగ్గించేందుకు ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం**
- **ఎల్‌నినో నిపుణుల కమిటీ నివేదికను స్వీకరించిన గవర్నర్**
- **వ్యవసాయ రంగానికి దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరమని సూచన**

**హైదరాబాద్, ఆగస్టు 1**

దేశంలో పప్పు దినుసులు, వంటనూనెల కొరతను అధిగమించేందుకు పప్పు పంటలు, పామాయిల్ సాగుపై మరింత దృష్టి సారించాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సూచించారు. దిగుమతులపై ఆధారపడే పరిస్థితిని తగ్గించేందుకు ఈ పంటల సాగును విస్తరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

లోక్ భవన్‌లో శనివారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, ఎల్‌నినో ప్రభావంపై నిపుణుల కమిటీ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా గవర్నర్‌ను కలిసి ఎల్‌నినో ప్రభావంపై రూపొందించిన నిపుణుల కమిటీ నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయం, అనుబంధ రంగాలపై గవర్నర్ వారితో విస్తృతంగా చర్చించారు.

దేశంలో పప్పు దినుసుల ఉత్పత్తి అవసరాలకు సరిపోకపోవడంతో భారీ మొత్తంలో విదేశాల నుంచి దిగుమతులు చేసుకోవాల్సి వస్తోందని గవర్నర్ తెలిపారు. పప్పు దినుసుల దిగుమతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని పేర్కొన్నారు. అదే విధంగా వంటనూనెల అవసరాల కోసం కూడా భారీగా విదేశాలపై ఆధారపడుతున్న పరిస్థితిని తగ్గించాలంటే ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

పప్పు దినుసులు, పామాయిల్ సాగు పెరిగితే రాష్ట్రంతో పాటు దేశ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఉద్యానవన పంటలు, కూరగాయల సాగు అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నిపుణుల కమిటీ చేసిన సిఫార్సులు సమగ్రంగా ఉన్నాయని గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రశంసించారు. వ్యవసాయ రంగానికి ఉపయోగపడే విలువైన సూచనలను అందించిన కమిటీ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డితో పాటు సభ్యులను అభినందించారు.





# తెలంగాణ రైతాంగం జీవనాడి ఎస్సారెస్పీ: ఉత్తమ్ కుమార్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. దాదాపు 56 ఏళ్లుగా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఎస్సారెస్పీ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ప్రాజెక్టులో పూడిక పేరుకుపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతోందని గుర్తించి పూడికతీతకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుత నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులను సమీక్షించిన అనంతరం రానున్న రెండు రోజుల్లో సాగునీటి విడుదలపై నిర్ణయం ప్రకటిస్తామని చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం నీటి నిల్వలు కొంత తక్కువగా ఉన్నందున రైతులు పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని కోరారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. సాంకేతిక లోపాలు, నిర్మాణ సమస్యల కారణంగా దెబ్బతిన్న ఈ బ్యారేజీల పునరుద్ధరణకు ప్రభుత్వం శాస్త్రీయ విధానంలో చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ ప్రక్రియకు కేంద్ర జల సంఘం ఆమోదం కూడా లభించిందని, పనులను పూర్తి చేసి మళ్లీ వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించబడిందని, దానిని కూడా బీఆర్ఎస్ తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం సరికాదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా సమర్థంగా పనిచేస్తుండగా, ఇటీవల నిర్మించిన కొన్ని ప్రాజెక్టుల్లో నిర్మాణ లోపాలు బయటపడిన విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని సాగునీటి పరిస్థితిని కూడా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నాయని, రాష్ట్రంలో ఎక్కడా రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

## ఉత్తర తెలంగాణ రైతులకు
# సాగునీరే లక్ష్యం: ఉత్తమ్

**పెద్దపల్లి, ఆగస్టు 1**

ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్ట స్థాయిలో సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు వివిధ ప్రాజెక్టుల వద్ద నీటి లభ్యత, ప్రవాహ పరిస్థితులపై సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు.

అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టులో నీటి నిల్వలు, సాగునీటి పంపిణీ పరిస్థితులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

శ్రీరాంసాగర్, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ప్రారంభమై రైతులకు ఉపయోగపడుతున్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 2004లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారని, నిర్మాణంలో ఎక్కువ భాగం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయిందని పేర్కొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు దెబ్బతిన్నాయని, వాటిలో నీటి నిల్వకు జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ సూచనలు ఇచ్చిందని మంత్రి తెలిపారు. గోదావరి జలాలను రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా వినియోగించేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు.

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, శ్రీరాంసాగర్, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నీటి పరిస్థితిని పరిశీలిస్తున్నామని తెలిపారు. వర్షాలతో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత మెరుగుపడుతోందని, రైతులకు ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలియజేస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నామని చెప్పారు.

మంత్రి వివేక్ వెంకటస్వామి కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నాణ్యతపై విమర్శలు చేశారు. నీటిపారుదల రంగంలో గతంలో తీసుకున్న కొన్ని నిర్ణయాల వల్ల ప్రజాధనం వృథా అయిందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రస్తుత పరిస్థితి, నీటి నిల్వలు, సాగునీటి పంపిణీపై అధికారులు మంత్రులకు వివరించారు.

## ధరణి నుంచి భూ భారతి వరకు 'సెట్' విచారణ..

**హైదరాబాద్, ఆగస్టు 1**

రాష్ట్రంలో ధరణి పోర్టల్ నుంచి భూ భారతి వరకు జరిగిన భూ లావాదేవీలు, అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సెట్) విచారణ కొనసాగిస్తోందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్, అసైన్డ్ భూముల కేటాయింపుల్లో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించిన ఆయన, పూర్తి వివరాలను సేకరించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ ధరణి మొదటి టెండర్ నుంచి భూ భారతి వరకు జరిగిన వ్యవహారాలను సెట్ పరిశీలిస్తుందని తెలిపారు. భూ భారతి వ్యవస్థను కేవలం జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ)కే అప్పగించామని, ఆ సంస్థ ఇతరులకు సేవలు అప్పగించిన అంశంతో ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ ఆడిట్‌లో అన్ని వివరాలు వెలుగులోకి రాకపోవడంతోనే ప్రత్యేక దర్యాప్తు అవసరమైందన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, నిషేధిత జాబితాల అంశాలపై కూడా సెట్ పూర్తి వివరాలను సేకరిస్తుందని మంత్రి తెలిపారు.

# మీ సేవ సరికొత్త రికార్డు..

- **ఒక్కరోజే 2.20 లక్షల లావాదేవీలు**
- **జూలై 31న అత్యధిక రోజువారీ లావాదేవీల నమోదు**
- **కుటుంబ కార్డులు, రవాణా సేవలకు భారీ స్పందన**
- **సాంకేతిక అంతరాయాలు లేకుండా సేవలందించిన వ్యవస్థ**
- **డిజిటల్ పాలనలో తెలంగాణ ముందంజలో ఉందన్న శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, ఆగస్టు 1:**

తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ పౌర సేవల వేదిక 'మీ సేవ' కొత్త రికార్డు సృష్టించింది. జూలై 31న ఒక్కరోజే 2,20,172 లావాదేవీలు నమోదై మీ సేవ ప్రారంభమైనప్పటి నుంచి అత్యధిక రోజువారీ లావాదేవీలుగా నిలిచాయని రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మీ సేవ వేదికను నిరంతరం బలోపేతం చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. సేవల విస్తరణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడం, కొత్త సేవలను అనుసంధానం చేయడం వల్ల ఈ ఘనత సాధ్యమైందని వివరించారు. సాధారణంగా రోజుకు 70 వేల నుంచి 80 వేల వరకు లావాదేవీలు నమోదయ్యే మీ సేవలో ఒకే రోజులో 2.20 లక్షలకు పైగా సేవలు అందించడం డిజిటల్ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు. ఆ రోజు కుటుంబ కార్డు దరఖాస్తులు, రవాణా శాఖ సేవలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం అత్యధికంగా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇంత భారీ స్థాయిలో లావాదేవీలు జరిగినప్పటికీ ఎలాంటి సాంకేతిక



అంతరాయం లేకుండా సేవలు అందించగలిగామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పనిచేసిన మీ సేవ కేంద్రాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులు, సాంకేతిక బృందాలను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా సేవలను మీ సేవ వేదిక ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చి తెలంగాణను డిజిటల్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలబెడతామని స్పష్టం చేశారు.

# పదవుల పండుగ..
## నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం

- **జిల్లాల్లో నేడు ఇన్‌చార్జి మంత్రులు, ఎమ్మెల్యేల సమావేశాలు**
- **ఆశావాహుల పేర్ల ఖరారు చేసి పార్టీకి జాబితాల పంపిణీ**
- **కార్పొరేషన్లు, బోర్డులు, సహకార సంస్థల్లో దశలవారీగా నియామకాలు**
- **పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యం: తుమ్మల**

**హైదరాబాద్, ఆగస్టు 1**

రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మార్గదర్శకాలకు అనుగుణంగా నియామకాలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆదివారం అన్ని జిల్లాల్లో ఇన్‌చార్జి మంత్రుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ ఇన్‌చార్జీలు పాల్గొని నామినేటెడ్ పోస్టులకు అర్హులైన ఆశావాహుల పేర్లను చర్చించి ఖరారు చేయాలని మంత్రి ఆదేశించారు.



జిల్లాల నుంచి సమన్వయంతో రూపొందించిన ప్రతిపాదనలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి పంపాలని సూచించారు. రాష్ట్రంలోని కార్పొరేషన్ చైర్మన్ పదవులు, వివిధ బోర్డులు, నామినేటెడ్ పోస్టులు, సహకార సంఘాలు, డైరెక్టర్ల ఖాళీలను దశలవారీగా భర్తీ చేయనున్నట్లు తుమ్మల వెల్లడించారు. అన్ని నియామకాలు పార్టీ నాయకత్వం నిర్ణయాలకు అనుగుణంగానే ఉంటాయని స్పష్టం చేశారు.

నియామక ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేస్తామని మంత్రి తెలిపారు. జిల్లాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించిన తర్వాత పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించేలా నియామకాలు చేపడుతున్నామని, త్వరలోనే వివిధ కార్పొరేషన్లు, బోర్డులు, సహకార సంస్థల్లో ఖాళీల భర్తీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు

# గోదావరి ఉద్ధృతిపై అప్రమత్తం..

- **ముంపు ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన**
- **భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగింపు**
- **పునరావాస కేంద్రాల్లో బాధితులతో మాట్లాడిన మంత్రి**
- **సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**

**ములుగు, ఆగస్టు 1**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి



నదిలో వరద ఉద్ధృతి పెరగడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ములుగు జిల్లా మంగపేట మండలంలో పర్యటించి వరద పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. మంగపేట మండల కేంద్రానికి చేరుకున్న మంత్రి గోదావరి ప్రవాహం, కరకట్ట పనుల పురోగతిని సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల్లో ముంపు పరిస్థితులు, గ్రామాల పరిస్థితిపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి తాజా వివరాలు తెలుసుకున్నారు. మండలంలోని పొద్మూరు, ముస్లిం వాడ, బీసీ కాలనీ ప్రాంతాల నుంచి తరలించిన బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను మంత్రి సందర్శించారు. అక్కడ ఉన్న నిర్వాసితులతో మాట్లాడి వారికి అందుతున్న ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, వసతి ఏర్పాట్లపై ఆరా తీశారు. అవసరమైన సౌకర్యాల్లో ఎలాంటి లోటు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గోదావరి వరద ఉద్ధృతి తగ్గే వరకు సంబంధిత శాఖల అధికారులు ఎవరూ ప్రధాన కార్యాలయాలను విడిచి వెళ్లకుండా అందుబాటులో ఉండాలని సీతక్క స్పష్టం చేశారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని ముంపు గ్రామాల పరిస్థితిపై తహసీల్దార్ తోట రవీందర్, ఎస్సై టీవీఆర్ సూరి, ఎంపీడీవో భద్రులు మంత్రికి వివరించారు.

## 7,437 పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్..
# ఆగస్టు 19 నుంచి దరఖాస్తులు

- **పోలీస్, ఎస్‌పీఎఫ్, ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖల్లో ఖాళీల భర్తీ**
- **సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**
- **ప్రిలిమ్స్, శారీరక పరీక్షలు, తుది రాత పరీక్షతో ఎంపిక**
- **అన్ని దశల్లో బయోమెట్రిక్ నమోదు తప్పనిసరి**

**హైదరాబాద్, ఆగస్టు 1**

తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు రాష్ట్రంలోని పోలీస్, ఎస్‌పీఎఫ్, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి దరఖాస్తుల షెడ్యూల్‌ను ప్రకటించింది. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 19 ఉదయం 8 గంటల నుంచి సెప్టెంబర్ 9 సాయంత్రం 5




గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బోర్డు సూచించింది.

అభ్యర్థులు దరఖాస్తులను బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది. ఇతర మార్గాల్లో పంపే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేసింది. దరఖాస్తు రుసుముతో పాటు పరీక్షల నిర్వహణ, బయోమెట్రిక్ నమోదు, సాంకేతిక సేవలు, ఫలితాల ప్రక్రియకు సంబంధించిన ఖర్చులను కలిపి ఒకేసారి ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. నియామక ప్రక్రియలో మొదట ప్రాథమిక రాత పరీక్ష నిర్వహించనున్నారు. కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి పోస్టులకు మూడు గంటల పాటు ఈ పరీక్ష జరగనుండగా, సాంకేతిక పోస్టులకు ప్రిలిమినరీ పరీక్ష ఉండదు. ప్రాథమిక పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు శారీరక కొలతలు, శారీరక సామర్థ్య పరీక్షలు ఆధునిక డిజిటల్ పరికరాల సహాయంతో నిర్వహించనున్నారు. ఎస్‌సీటీ కానిస్టేబుల్ మెకానిక్, డ్రైవర్ పోస్టులకు శారీరక పరీక్షల అనంతరం ట్రేడ్ లేదా డ్రైవింగ్ పరీక్ష నిర్వహిస్తారు. చివరి దశలో తుది రాత పరీక్ష ఉంటుంది. కానిస్టేబుల్ పోస్టులకు ఒకే పరీక్ష నిర్వహించగా, సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు వివరణాత్మక పత్రాలతో కలిపి మొత్తం నాలుగు పరీక్షలు నిర్వహించనున్నారు. నియామక ప్రక్రియలో ప్రతి దశలో అభ్యర్థుల బయోమెట్రిక్ నమోదు తప్పనిసరిగా ఉంటుందని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు స్పష్టం చేసింది.

## దక్షిణ మండలి సమావేశానికి
# తెలంగాణ అజెండాపై కసరత్తు

- **రాష్ట్ర ప్రయోజనాల అంశాలపై శాఖల వారీగా సమీక్ష**
- **పెండింగ్ సమస్యలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశం**
- **ప్రతిపాదనలను సీఎం పరిశీలనకు పంపాలని సూచన**
- **అంతర్రాష్ట్ర అంశాలపై ప్రత్యేక దృష్టి**

**హైదరాబాద్, ఆగస్టు 1**

ఈ నెల 20న తమిళనాడులోని మహాబలిపురంలో జరగనున్న దక్షిణ మండలి సమావేశానికి తెలంగాణ తరఫున ప్రస్తావించాల్సిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. సమావేశ అజెండా, ప్రతిపాదనల రూపకల్పనపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. దక్షిణ మండలి సమావేశంలో తెలంగాణకు సంబంధించిన అంశాలను అన్ని శాఖలు క్షుణ్ణంగా పరిశీలించి, రాష్ట్ర ప్రయోజనాలను ప్రతిబింబించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని



కీలక అంశాలు, పెండింగ్ సమస్యలపై సమగ్ర వివరాలను సేకరించాలని ఆదేశించారు. అంతర్రాష్ట్ర సమస్యలు, ప్రాంతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలను ప్రణాళిక శాఖ గుర్తించి సమావేశంలో ప్రస్తావించేలా చర్యలు తీసుకోవాలని సంజయ్ జాజు తెలిపారు. ఆయా శాఖలు వెంటనే స్పందించి, రెండు రోజుల్లో పూర్తి స్థాయి నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో రూపొందించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి పరిశీలనకు పంపించాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ తరఫున అందించే సూచనలు, సిఫార్సులు రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు సమష్టిగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో వికాస్ రాజ్, సభ్యసాచి ఘోష్, గౌరవ్ ఉప్పల్, ఈ. శ్రీధర్, క్రిస్టినా జోంగ్తు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఉత్తరాంధ్రకు మణిహారం

# భోగాపురం!

పోర్టులు, ఎయిర్‌పోర్టులు, సువిశాల సముద్రతీరం కలిగి ఉండడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కలసి వచ్చే అంశం. రోడ్లు గ్రామాలను అనుసంధానిస్తే, రైల్వేలు పరిశ్రమలను కలుపుతాయి. ఓడరేవులు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరిస్తే, విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి అవకాశాలను ముంగిట్లోకి తీసుకొస్తాయి. నేటి గ్లోబల్ ఎకానవి□లో అంతర్జాతీయ స్థాయి ఏవియేషన్ రవాణా వ్యవస్థ ఉంటేనే విదేశీ పెట్టుబడులు, పర్యాటకం, పారిశ్రామిక ఎగుమతులు, రియల్ ఎస్టేట్, ఉద్యోగావకాశాలు విస్తరిస్తాయి. దీంతో అభివృద్ధి వేగంగా సాగడానికి దోహదపడుతుంది. ఎపిలో అనేక సహజ వనరులు ఉన్నప్పటికీ గతంలో నిర్లక్ష్యం చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక అనేక రంగాల్లో అభివృద్ధి కళ్లకు కనిపిస్తోంది. ఓ వైపు భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వచ్చింది. ప్రధాని మోడీ దీనిని ప్రారంభించడం ద్వారా ఉత్తరాంధ్ర కు గేట్‌వేను తెరిచారు. అమరావతలి రాజధాని నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోంది. అలాగే పోలవరం పూర్తి కావస్తోంది. ఇవన్నీ నిజానికి జగన్ హచయాంలోనే పూర్తి కావాల్సిన ప్రాజక్టులు. కానీ జగన్ నిర్లక్ష్యం కారణంగా వీటిని పక్కన పెట్టారు. మన మెంతకాలం ఉంటామన్నది పక్కన పెట్టి అభివృద్ధిలో మనదైన ముద్ర వేస్తే చిరకాలం ప్రజలు గుర్తుంచుకుంటారు. దశాబ్దాలుగా విశాఖపట్నం ఉత్తరాంధ్రకు ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నా, ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం కాదు. ఇది నావల్ డాక్ వారి విమానాశ్రయం కావడంతో చంద్రబాబు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయా నికి నిర్ణయించారు. విశాఖ పట్టణానికి ఇది దగ్గరగా ఉండడ, ఉత్తరాంధ్రకు కూడా కలసి వచ్చే అంశం. విశ్వాఖ పూర్తిస్తాయి విమానాశ్రయం కాకపోవడంతో ప్రముఖ ఎయిర్‌లైన్స్ సంస్థలు విశాఖకు తగినన్ని సర్వీసులు నడపలేక పోయాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా, వైద్యం, విద్య పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న వేళ, ఒక పూర్తిస్థాయి పౌర అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఏర్పడింది. అందుకే ఎపి విభజన తరవాత చంద్రబాబు భోగాపురం కోసం నిర్ణయించారు. 2014లో విశాఖ సవి□పంలోని భోగాపురాన్ని గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి అనువైన ప్రాంతంగా గుర్తించారు. 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కేవలం విమానాశ్రయమే కాకుండా ఏరోసిటీ, విమానాల మరమ్మతులు, పైలట్ శిక్షణ కేంద్రాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా దీనిని డిజైన్ చేశారు. భూసేకరణ చేపట్టి, ఇళ్లు కోల్పోయిన 390 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు ప్రత్యేక కాలనీలు నిర్మించారు. అన్నింటికి మించి రామ్మోహన్ నాయుడును ఎన్‌డిఎలో పౌర విమానయాన శాఖ మంత్రిగా నియించయుకోవడం ద్వారా పనులు చకచకా చేయించుకోగలిగారు.

చంద్రబాబు సిఎంగా కొనసాగివుంటే 2019లోనే ఇది పూర్తయ్యేది. దాదాపు 12 ఏళ్ల తరవాత మళ్లీ రెండోదఫా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక భోగాపురం వేగం పుంజుకుని చకచకా పనులు పూర్తి చేసుంది. ఇలా చరిత్రలో 2026 ఆగస్టు 1 నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, భోగాపురంలో నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయడం విశేషం. సాధారణంగా విమానాశ్రయాలు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. కానీ కొన్ని ప్రాజెక్టులు మాత్రమే ఒక ప్రాంత ఆర్థిక రూపురేఖలను పూర్తిగా మార్చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సరిగ్గా అటువంటి ప్రాజెక్టే! మౌలిక సదుపాయాల కల్పన ఏ ప్రాంత ఆర్థికాభివృద్ధికైనా పునాది వంటిది. ఈ ఆలోచనా సరళితోనే కూటమి ప్రభుత్వం భోగాపురం విమానాశ్రయాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దింది. నిజానికి ఇది 2019లోపే పూర్తయి వుంటే పరిస్తితి మరోలా ఉండేది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ మౌలిక వసతుల విప్లవంలో భోగాపురం ప్రాజెక్టు ఒక మచ్చుతునక! జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అనుసంధానం ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలో ఇది మరో చరిత్రాత్మక విజయం. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భోగాపురం అనేది కేవలం ఒక కనెక్టివిటీ మాత్రమే కాదు. ఆత్మవిశ్వాసానికి, సరికొత్త అవకాశాలకు, ఉన్నత ఆశయాలకు సంకేతం. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు, పారిశ్రామిక ఆవిష్కరణలకు ఉత్తరాంధ్ర ఇప్పుడు చిరునామాగా నిలవనుంది. 2024లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఈ ప్రాజెక్టు మళ్లీ శరవేగంగా పట్టాలెక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించగా, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్షేత్రస్థాయిలో నిరంతరం సవి□క్షలు నిర్వహిస్తూ రాత్రింబవళ్లు పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.4,700 కోట్ల భారీ వ్యయంతో 2,700 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే అత్యంత ఆధునిక గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులలో ఒకటి. ఇక్కడ నిర్మించిన 3.8 కిలోవి□టర్ల సుదీర్ఘ 'కోడ్ 4ఈ' రన్‌వే ద్వారా భారీ అంతర్జాతీయ విమానాలు కూడా సునాయాసంగా ల్యాండ్ అవుతాయి. ప్రాథమికంగా ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా ఈ టెర్మినల్ రూపుదిద్దుకుంది. ప్రకృతి విపత్తులను సైతం తట్టుకునేలా అత్యున్నత ప్రమాణాలతో దీనిని నిర్మించారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి ర ఆవడంతో ఉత్తరాంధ్రలోని ఫార్మా, సీఫుడ్, పండ్లు, పూలు, వస్త్ర పరిశ్రమల ఎగుమతులకు అవకాశాలు పెరగడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.



# జెన్-జీతో మారుతున్న రాజకీయం

- ప్రధాన్ రాజీనామా తర్వాత అధికార, విపక్షాల వ్యూహాల్లో కొత్త సమీకరణాలు
- విద్యార్థుల ఉద్యమం ప్రభావంతో కేంద్రంలో మారిన రాజకీయ వాతావరణం
- యువత అసంతృప్తిని రాజకీయ అస్త్రంగా మలుచుకుంటున్న కాంగ్రెస్
- అమిత్ షాపై దాడి పెంచిన రాహుల్, ప్రియాంక
- నష్టనివారణతో పాటు ప్రత్యామ్నాయ కథనంపై దృష్టి పెట్టిన బీజేపీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 1**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా భారత రాజకీయాల్లో కొత్త చర్చకు తెరతీసింది. నీట్ యూజీ పరీక్షల వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు, పార్లమెంట్‌లో విపక్షాల నిరసనలు, సామాజిక మాధ్యమాల్లో పెరిగిన ఒత్తిడి వంటి పరిణామాల మధ్య చోటుచేసుకున్న ఈ పరిణామం అధికార, విపక్షాల రాజకీయ వ్యూహాలను మార్చే అంశంగా మారింది. ముఖ్యంగా జెన్‌జీ యువత స్పందన జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

విద్యార్థుల ఆందోళనలను కాంగ్రెస్ రాజకీయ అవకాశంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోంది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, విద్యా వ్యవస్థలో పారదర్శకత, నిరుద్యోగం, యువత భవిష్యత్ వంటి అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకొస్తూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలను మరింత తీవ్రతరం చేస్తున్నారు. ప్రధాన్ రాజీనామా ఒక వ్యక్తి మార్పు మాత్రమే కాదని, విధానాల్లో కూడా మార్పు రావాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ అంశాన్ని దేశవ్యాప్తంగా యువతతో అనుసంధానం చేసే ప్రయత్నంలో ఆ పార్టీ కనిపిస్తోంది. విద్యాశాఖ అంశంతోనే ఆగకుండా కాంగ్రెస్ తదుపరి రాజకీయ దృష్టిని కేంద్ర హోంశాఖపై కేంద్రీకరించింది. విద్యార్థుల నిరసనల సందర్భంగా పోలీసుల చర్యలపై రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అమిత్ షాను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో ఈ అంశం పార్లమెంట్ చర్చలతో పాటు దేశ రాజకీయాల్లో కూడా ప్రధాన అంశంగా మారింది.

మరోవైపు డిజిటల్ వేదికలపై యువత ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో విద్యార్థి ఉద్యమానికి మద్దతుగా విస్తృత ప్రచారం సాగుతుండగా, పలువురు డిజిటల్ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. సాంప్రదాయ రాజకీయ ప్రచారంతో పాటు డిజిటల్ వేదికలు కూడా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసే శక్తిగా మారుతున్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ పరిణామాల మధ్య బీజేపీ పరిస్థితిని జాగ్రత్తగా ఎదుర్కొనే వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు కనిపిస్తోంది. విద్యార్థుల ఆందోళనలు మరింత విస్తరించకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, విపక్షాలకు పూర్తి



# ఆయోధ్య స్కిట్ వివాదం..

## రాహుల్‌గాంధీ సహా పలువురిపై కేసు

- పార్లమెంట్‌లో నిర్వహించిన నిరసనపై సాధు సమాజం అభ్యంతరం
- సనాతన ధర్మాన్ని అవమానించారంటూ పోలీసులకు ఫిర్యాదు

**వారణాసి, ఆగస్టు 1**

ఆయోధ్య రామమందిర విరాళాల అంశంపై పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష సభ్యులు ప్రదర్శించిన స్కిట్ వివాదానికి దారితీసింది. ఈ వ్యవహారంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ పప్పు యాదవ్, అవధేశ్ ప్రసాద్ సహా పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సనాతన ధర్మాన్ని అవమానించేలా స్కిట్ నిర్వహించారని సాధు సమాజం చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఇండియా కూటమి ఎంపీలు అయోధ్య రామమందిర విరాళాల సేకరణలో అవకతవకలు జరిగాయంటూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పూర్ణియా ఎంపీ పప్పు యాదవ్ కాషాయ వస్త్రాలు ధరించి ఆలయ పూజారి పాత్రలో స్కిట్ ప్రదర్శించారు. శ్రీరాముడి చిత్రాన్ని చేతిలో పట్టుకుని భక్తుల నుంచి విరాళాలు స్వీకరిస్తున్నట్లు నటించడం వివాదానికి కేంద్రబిందువైంది. ఈ ప్రదర్శన హిందూ మత విశ్వాసాలను, సనాతన ధర్మాన్ని కించపరిచేలా ఉందని సాధు సమాజం ప్రతినిధులు ఆరోపించారు. ఇలాంటి చర్యలను సహించబోమని హెచ్చరిస్తూ వారణాసిలోని కోత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోలను కూడా ఫిర్యాదుకు జత చేసినట్లు సమాచారం. ఫిర్యాదు అందిన విషయాన్ని కాశీ జోన్ పోలీసులు ధ్రువీకరించారు. అందుబాటులో ఉన్న వీడియోలు, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం తదుపరి న్యాయపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. దర్యాప్తు పూర్తయ్యాక కేసులో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పార్లమెంట్ నిరసన సందర్భంగా రామమందిర విరాళాల నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసు రాజకీయంగా కూడా చర్చనీయాంశంగా మారింది. దర్యాప్తు పురోగతితో పాటు సంబంధిత నేతల స్పందనపై ఆసక్తి నెలకొంది.

# పరీక్షల అక్రమాలపై మరింత ఉక్కుపాదం..



**న్యూఢిల్లీ, ఆగస్టు 1**

పోటీ పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్లు-2026'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా అమల్లోకి వచ్చింది. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది.

పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టడం, విద్యార్థుల భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా ఈ చట్టాన్ని మరింత కఠినతరం చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పరీక్షా వ్యవస్థపై విశ్వాసాన్ని బలోపేతం చేయడంతో పాటు అక్రమాలకు పాల్పడే ముఠాలపై కఠిన చర్యలు తీసుకునేలా నిబంధనలను రూపొందించింది.

ఈ చట్టంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందిస్తూ, పేపర్ లీకేజీలను అరికట్టే దిశగా కీలకమైన చర్య పూర్తయిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే మాఫియాపై కఠినంగా వ్యవహరిస్తామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పరీక్షా వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తున్నామని పేర్కొన్నారు.

కొత్త చట్టం ప్రకారం పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన వ్యక్తులకు ఐదు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు గరిష్టంగా రూ.50 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఒకవేళ పేపర్ లీకేజీ వ్యవస్థీకృత నేరంగా నిర్ధారణైతే కనిష్టంగా ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 కోట్లకు తగ్గకుండా జరిమానా విధించేలా నిబంధనలు చేర్చారు. దీంతో పరీక్షల అక్రమాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై మరింత కఠిన చర్యలకు మార్గం సుగమమైంది.

# కేరళను ముంచెత్తిన వర్షా లు..

- కొండచరియలతో ముగ్గురు మృతి
- ఇడుక్కి, కొట్టాయం జిల్లాల్లో వరుసగా కొండచరియల ఘటనలు
- వరదలతో రహదారులు, వంతెనలు నీట మునిగి అస్తవ్యస్తమైన జనజీవనం
- ఎనిమిది జిల్లాలకు రెడ్ అలర్ట్.. పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సెలవులు
- సహాయక చర్యలు ముమ్మరం.. అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక



**తిరువనంతపురం, ఆగస్టు 1**

కేరళలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, పలు ప్రాంతాల్లో మరికొందరు శిథిలాల కింద చిక్కుకుపోయి ఉండొచ్చన్న అనుమానాలతో సహాయక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా పలు జిల్లాల్లో సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది.

ఇడుక్కి జిల్లాలోని అదుర్మల ప్రాంతంలో కొండచరియ ఓ ఇంటిపై విరిగిపడటంతో సుమతి అనే మహిళ మృతి చెందారు. ఆమె భర్త, కుమారుడిని స్థానికులు సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. మరో ఘటనలో వాగమోన్ ప్రాంతంలో బంధువుల ఇంట్లో నిద్రిస్తున్న ప్రభాకరన్ నాయర్ కొండచరియల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. కొట్టాయం జిల్లాలోని పయ్యనితోట్టంలో జరిగిన మరో ప్రమాదంలో జోసెఫ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అతని తల్లి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

భారీ వర్షాల ప్రభావంతో ఇడుక్కి, కొట్టాయం జిల్లాల్లో అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉప్పుతారలో కొండచరియలు విరిగిపడి పోలీసు వాహనం దెబ్బతినగా, పుల్లకయార్ నది ఉప్పొంగడంతో లోయర్ క్రాసింగ్ నీట మునిగింది. కట్టప్పన-వాజవర రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. జాతీయ రహదారి 183పై కూడా వరద ప్రభావం కనిపించింది.

కొట్టాయం జిల్లాలోని ఎరట్టుపేట, కంజిరప్పల్లి, కూట్టిక్కల్, ఎరుమేలి ప్రాంతాలు వరదలతో తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అనేక ఇళ్లలోకి వరద నీరు చేరడంతో బాధితులను సహాయక బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. మణిమల, పుల్లకయార్ నదులు ఉప్పొంగడంతో పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పతనంతిట్ట జిల్లాలో పంపా నది నీటిమట్టం పెరగడంతో అధికారులు పడవల సహాయంతో సహాయక చర్యలు చేపట్టి శిబిరాలను ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలోని పతనంతిట్ట, కొట్టాయం, ఇడుక్కి, మలప్పురం, కోజికోడ్, వయనాడ్, కన్నూర్, కాసరగోడ్ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఎర్నాకులం, త్రిస్సూర్, పాలక్కాడ్ జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ అమల్లో ఉంది. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.

భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కొండ ప్రాంతాలు, వరద ప్రభావిత రహదారులు, నదులు, వాగుల సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి.

# బచ్చోడు తండాలో వైద్య శిబిరం నిర్వహణ

**డెంగ్యూ బాధితురాలి ఇంటికి వెళ్లి వైద్యుల పరిశీలన**



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** మండలంలోని బచ్చోడు సబ్‌సెంటర్ పరిధిలోని బచ్చోడు తండాలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) మెడికల్ ఆఫీసర్ అర్జున్ గౌతమ్ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో డెంగ్యూ బారిన పడిన గుగులోత్ భద్రమ్మ (40) నివాసానికి వైద్య బృందం వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్లేట్‌లెట్ కౌంట్ 1,15,000 క్యూబిక్ మిల్లీమీటర్లుగా నమోదైందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆమెకు ఎలాంటి ప్రమాదం లేదని, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోందని పేర్కొన్నారుఈ సందర్భంగా గ్రామంలో డెంగ్యూ నివారణ చర్యలను పరిశీలించిన వైద్య బృందం, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించింది. జ్వరం, ఒళ్లునొప్పులు, తలనొప్పి వంటి డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి చికిత్స పొందాలని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారి బాలు,హెచ్ వి మాధవి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా వర్కర్లు కవిత, సుజాత, పంచాయతీ కార్యదర్శి ఉష, వివో ఏ ధరావత్ జయ, అంగన్వాడి టీచర్ సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు

# బచ్చోడు తండాలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన షేక్ మీరా..




- డెంగ్యూ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశం.
- గ్రామపంచాయతీ సిబ్బంది, వైద్యులకు కీలక సూచనలు.
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఎంపీవో.

**ఖమ్మం రాజముద్ర న్యూస్:** మండలంలోని బచ్చోడు తండాలో డెంగ్యూ జ్వరాల వ్యాప్తి నేపథ్యంలో పారిశుద్ధ్య చర్యలను శనివారం ఎంపీఓ షేక్ మీరా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని వీధులు, డ్రైనేజీలు, నీటి నిల్వ ప్రాంతాలను తనిఖీ చేసి, ఎక్కడా మురుగునీరు లేదా వర్షపు నీరు నిల్వ ఉండకుండా వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సుబ్లేడ్ తండా పరిధిలోని ప్రభుత్వ దవాఖానను సందర్శించి వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్న వారికి తక్షణమే వైద్య సేవలు అందించాలని, జ్వరాలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని సూచించారు. గ్రామంలో ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కుండీలు, టైర్లు, డబ్బాలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం లేదా డెంగ్యూ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. డెంగ్యూ నియంత్రణలో అధికారులు, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు గ్రామ ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని పేర్కొంటూ, అందరూ సమన్వయంతో పనిచేస్తేనే వ్యాధి వ్యాప్తిని అరికట్టగలమని షేక్ మీరా తెలిపారు.గ్రామ సర్పంచ్ కుమారి బాలు,హెచ్ వి మాధవి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా వర్కర్లు కవిత, సుజాత, పంచాయతీ కార్యదర్శి ఉష, వివో ఏ ధరావత్ జయ, అంగన్వాడి టీచర్ సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు

## విద్య వైద్యరంగ సమస్యలపై ఉద్యమించాలి సిపిఐఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా వైద్యరంగ సమస్యలపై పార్టీ కార్యకర్తలు ఉధృతమైన పోరాటాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం నేలకొండపల్లిలోని పార్టీ కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు విద్య వైద్యరంగ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ లో కనీస సౌకర్యాలైన మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, పారిశుద్ధ్య లోపం ప్రహరీ గోడలు లేకపోవడంతో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలతో తీవ్ర భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, సబ్ సెంటర్లు, పశువుల ఆసుపత్రులలో అవసరమైన సిబ్బంది లేకపోవడం, కనీస సౌకర్యాలు విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, మందుల కొరత, అవసరమైన పరికరాలు అందుబాటులో లేక రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ లో విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ కార్యకర్తలు సర్వే నిర్వహించాలన్నారు. సర్వేలో వచ్చిన సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందించాలన్నారు.సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేసి అధికారులపై ఒత్తిడి పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన విద్యుత్ సరళీకరణ విధానాలు, లేబర్ కోడ్లు, విబిజి రాంజీ ఇతర ప్రజా వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ రైతాంగం, కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, ఎడ్ల తిరుపతిరావు, పెద్దిరాజు నరసయ్య, దేగల వెంకటేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, బొడ్డు మధు, బలుసు ప్రమీల, శీలం అప్పారావు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా టి జె ఎస్ అధ్యక్షుడిగా మదాసు శ్రీనివాస్ రావు నియామకం



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ఖమ్మం: తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ ఎం ఎల్ సి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మదాసు శ్రీనివాస్ రావు ని నియమిస్తూ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా మదాసు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, తనను ఈ బాధ్యతకు ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్ గౌడ్, గోపగాని శంకరావు కి, జంట నగరాల అధ్యక్షులు మేకపోతుల నర్సయ్య కి మరియు మండల నాయకులు మేకల వెంకటేశ్వర్లు, మందలి వెంకటేశ్వరావు, తీగ రాములు, బోయిన రామనాథం, గూగులోత్ ఆంజనేయులు, కర్లపూడి కొట్టయ్య, జీ నాగమణి కి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని, జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని, ప్రజా సమస్యలపై జరిగే ప్రతి పోరాటంలో ముందుంటానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రతి గడపకూ చేర్చడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించడానికి జిల్లాలోని ప్రతి కార్యకర్త, నాయకులు తనకు సహకరించాలని కోరారు

# తల్లిపాలే శిశువుకు శ్రీరామరక్ష

**రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్**

**రాజముద్ర న్యూస్, ఆదిలాబాద్:** బిడ్డకు తల్లిపాలు శ్రీరామరక్ష వంటివని, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా శనివారం రిమ్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈనెల 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ఈ వారోత్సవాల్లో భాగంగా రిమ్స్ కళాశాల నుంచి కలెక్టర్ చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "డబ్బా పాలు వద్దు.. తల్లిపాలు ముద్దు" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. శిశువు జన్మించిన తర్వాత తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. మార్కెట్లో లభించే కృత్రిమ ఆహారాలపై తల్లులు అప్రమత్తంగా ఉండాలని, గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు హేమలత, నివేదిత రెడ్డి, దివ్య జ్యోతి, రిమ్స్ వైద్యులు, వైద్య విద్యార్థులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్స్ ఆదిలాబాద్ సభ్యులు తిరుమల్ రెడ్డి, సంజయ్ గుజరాతి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుల దిశగా దశాబ్దాల చీకటి ప్రయాణం

**గంగిరెద్దుల, రాజాల కుటుంబాల జీవితాల్లో కొత్త అధ్యాయం**



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి: తరతరాలుగా ఆ ఇళ్లలో రాత్రులంటే చీకటితోనే సావాసం. ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎందరో పాలకులు వచ్చినా ఆ నిరుపేదల జీవితాల్లో పొద్దు పొడవలేదు. కానీ ఇప్పుడు వారి దశాబ్దాల చీకటి కష్టాలకు ఎట్టకేలకు తెరపడింది. నేలకొండపల్లి రెండో వార్డు బౌద్ధ స్తూపం సమీపంలో నివసిస్తున్న సుమారు 30 గంగిరెద్దుల, రాజాల కుటుంబాల ఆవేదనను పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వయంగా విని పట్టుబట్టి పరిష్కరించారు. మూడు నెలల క్రితం బాధితులు ఇచ్చిన వినతిపై మంత్రి తక్షణమే స్పందించి విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఫలితంగా ఆ ప్రాంతానికి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు ప్రతి ఇంటికీ కరెంట్ సౌకర్యాన్ని సమకూర్చారు. ఈ రోజు శనివారం సాయంత్రం 6:30 గంటలకు మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను అధికారికంగా ప్రారంభించనున్నారు. దశాబ్దాలుగా చీకట్లో మగ్గిన తమ జీవితాల్లో వెలుగులు నింపి మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఆ కుటుంబాల ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు భద్రత కొనసాగించాలి



**రాజముద్ర న్యూస్, కాగజ్నగర్:** బహుజన నాయకుడు, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రస్తుతం కల్పిస్తున్న పోలీసు భద్రతతో పాటు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని యథావిధిగా కొనసాగించాలని సిర్పూర్ నియోజకవర్గ ఆర్ఎస్‌పీ టీమ్ నాయకులు కోరారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తున్నారని తెలిపారు. గతంలో ఆయన నిర్వహించిన కీలక బాధ్యతలు, ప్రస్తుతం ప్రజా జీవితంలో పోషిస్తున్న పాత్రను దృష్టిలో ఉంచుకుని ఆయన భద్రత విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా నాయకుడిగా నిరంతరం ప్రజల మధ్య తిరుగుతున్న ఆయనకు ప్రస్తుతం కల్పిస్తున్న పోలీసు భద్రతను ఉపసంహరించకుండా అన్ని భద్రతా ఏర్పాట్లను కొనసాగించాలని కోరారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సొనాలకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు హర్షణీయం



**రాజముద్ర న్యూస్, సొనాల:** సొనాల మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కావడం పట్ల ఏఐసీసీ ఇంటెలెక్చువల్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇందుకు సహకరించిన నేతలు వేమ్ నరేందర్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ విద్యాసంస్థ ఏర్పాటుతో గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు బోథ్ నియోజకవర్గ విద్యాభివృద్ధిలో చారిత్రాత్మక ముందడుగు అని పేర్కొన్నారు. ఈ పాఠశాల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభించడంతో పాటు, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు దోహదపడుతుందని అన్నారు.

## సామాజిక న్యాయం కోసం అన్నభావు సాఠే కృషి చిరస్మరణీయం

**రాజముద్ర న్యూస్, జైనూర్:** సామాజిక న్యాయం కోసం అన్నభావు సాఠే కృషి చిరస్మరణీయమని జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు అన్నారు. ప్రముఖ సమాజ సంస్కర్త, విప్లవ రచయిత అన్నభావు సాఠే 106వ జయంతి వేడుకలను శనివారం జైనూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అన్నభావు సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అన్నభావు సాఠే తన రచనలు, పోరాటాల ద్వారా పేద, పీడిత వర్గాల అభ్యున్నతికి, అణగారిన వర్గాల హక్కుల కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగ్ సమాజ్ జిల్లా అధ్యక్షులు మౌలే దత్త, ఆత్రం దత్త, మెస్రం షేకు, ఊర్వేత జంగూ, గుణవంత్ రావు, స్థానిక నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు
- ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకే 'డయల్ యువర్ ఎమ్మెల్యే'



**రాజముద్ర న్యూస్, కాగజ్‌నగర్:** సిర్పూర్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 37 మంది ద్వారా వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం లభించిందని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సలుగుపల్లి–పెంచికల్పేట్ రహదారి నిర్మాణంతో పాటు బెజ్జూర్–సోమిని మధ్య రెండు వంతెనల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు సాధించడం పెద్ద సవాలుగా మారిందన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అనుమతులు పొందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల సమస్యలపై స్పందించారు. గత సంవత్సరం ఎలాంటి అవినీతికి తావులేకుండా 4వేల ఇళ్లకు మంజూరు పత్రాలు అందించామని తెలిపారు. వాటిలో అధిక శాతం ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. పెన్షన్లు అందని అర్హుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

# సత్తుపల్లిలో వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

## విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్



**రాజముద్ర న్యూస్, సత్తుపల్లి:** ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సత్తుపల్లిలో వెల్‌నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. శనివారం సత్తుపల్లిలోని సంఘ భవనంలో సంఘ అధ్యక్షుడు కేశవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. సమావేశంలో సంఘ కార్యదర్శి ప్రకాశరావు వార్షిక నివేదికను, ఆర్థిక కార్యదర్శి జి.కృష్ణయ్య ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రం సత్తుపల్లికి సుమారు 80 కిలో మీటర్ల దూరంలో ఉండటంతో ఉద్యోగులు, పెన్షనర్లు వైద్య సేవలు పొందేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సత్తుపల్లి ఉప ఖజానా కార్యాలయ పరిధిలో వేలాది మంది ఉద్యోగులు, పెన్షనర్లు ఉన్నందున వారి సౌకర్యార్థం సత్తుపల్లిలోనే వెల్‌నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన ఆరు డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ నివేదికను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రామిశెట్టి సుబ్బారావు, అద్దంకి వెంకటరత్నం, ఎన్.నర్సయ్య, జి.కృష్ణయ్య, యోగానంద్, మహమూద్, కమలకుమారి, వాణి, సాంబశివరెడ్డి, బూరుగు దాసు, సుందరరావు, మధుసూదనరాజు తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఆరు నెలలు తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషణ



**రాజముద్ర న్యూస్, సత్తుపల్లి:** శిశువు జన్మించిన వెంటనే ముర్రుపాలు పట్టించడం ఎంతో ముఖ్యమని, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సత్తుపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సత్యవతి, అమ్మపాలెం సర్పంచ్ పెద్దగౌళ్ల ప్రసన్న అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో ఐసీడీఎస్ వెంకటాపురం సెక్టార్ ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణపురం, అమ్మపాలెం గ్రామాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సెక్టార్ సూపర్‌వైజర్ వసంతరాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "డబ్బా పాలు వద్దు.. తల్లిపాలే ముద్దు" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తల్లిపాలతో శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అబ్బదాసరి రోజా, రాధారాణి, గోధుమ నాగేంద్ర, ఆయాలు వాణి, రోజారమణి, సెకండ్ ఏఎన్ఎం అరుణకుమారి, ఆశా వర్కర్ గౌడెల్లి లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర నుంచి గడ్డి మందుల అక్రమ రవాణా

- నలుగురు అరెస్ట్
- రూ.1.44 లక్షల విలువైన గడ్డి మందు స్వాధీనం: మంచిర్యాల డీసీపీ భాస్కర్



**రాజముద్ర న్యూస్, తాండూర్:** ఎలాంటి అనుమతులు లేకుండా మహారాష్ట్ర రాష్ట్రం నుంచి గడ్డి మందులను తెలంగాణలోకి అక్రమంగా తరలించి రైతులకు విక్రయించేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1.44 లక్షల విలువైన గడ్డి మందులు, ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు మంచిర్యాల డీసీపీ ఎగ్గె భాస్కర్ తెలిపారు. శనివారం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. అందవెల్లి గ్రామానికి చెందిన గుండ రాజు, బట్టుపల్లి గ్రామానికి చెందిన పార్వతి కిరణ్, వెంకటాపూర్ గ్రామానికి చెందిన రుకుం వెంకటేష్, పల్లె రవీందర్‌లు మహారాష్ట్ర నుంచి గడ్డి మందులను అక్రమంగా తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో భీమిని ఎస్సై కోటేశ్వర్ తన సిబ్బందితో కలిసి రాంపూర్ గ్రామ శివారులోని ఎక్రోస్‌డ్ వద్ద తనిఖీలు నిర్వహించగా, టయోటా ఇన్నోవా కారుతో పాటు వెంకటాపూర్ పరిసరాల్లో ద్విచక్ర వాహనాల్లో తరలిస్తున్న గడ్డి మందుల ప్లాస్టిక్ క్యాన్లు, ప్యాకెట్లు లభించాయి. వాటిని స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. విచారణలో నిందితులు మహారాష్ట్రలోని రాజురా పట్టణం నుంచి ఈ గడ్డి మందులను కొనుగోలు చేసి భీమిని మండల పరిధిలో రైతులకు అక్రమంగా విక్రయించేందుకు తీసుకొస్తున్నట్లు అంగీకరించినట్లు డీసీపీ తెలిపారు. గ్లైఫోసేట్ వంటి గడ్డి మందుల వాడకంతో భూమి సారవంతం తగ్గిపోవడం, పంట దిగుబడులు తగ్గడం, పర్యావరణానికి హాని కలగడంతో పాటు రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు ప్రభుత్వం అనుమతించిన, లైసెన్సు కలిగిన ఎరువులు, పురుగు మందుల దుకాణాల నుంచే మందులు కొనుగోలు చేసి తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సూచించారు. అలాగే దళారుల మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ఎవరైనా అనుమతులు లేకుండా గడ్డి మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ సమావేశంలో టాస్కోఫ్ఫోర్స్ ఏసీపీ బి.శ్రీనివాస్‌రావు, తాండూర్ సీఐ దేవయ్య, భీమిని ఎస్సై కోటేశ్వర్, టాస్క్ ఫోర్స్ ఎస్సైలు దీకొండ రమేష్, లక్ష్మణ్‌రావు, సిబ్బంది లవన్, రాజేందర్, మట్ట రమేష్, మైకాంత్, నీలిగొండ అంజయ్య, ముస్తఫా, రమేష్, కిరణ్, సుబ్బారావు తదితరులు

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని



**రాజముద్ర న్యూస్, తాండూర్:** ఆటో కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఎండీ హబీబ్ పాషా అన్నారు. తాండూర్ మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రంలోని ఐబీ ప్రాంగణంలో నిర్వహించారు. ఆటో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించుకునే పరిస్థితి కూడా లేకపోవడంతో, ఆటో కార్మికులే చందాలు సేకరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహాలక్ష్మి పథకం కారణంగా నష్టపోతున్న ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఏడాదికి రూ.12వేల గౌరవ వేతనం అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ఇప్పటి వరకు ఆ హామీలు అమలు కాలేదని పేర్కొన్నారు. మరణించిన 205 మంది ఆటో కార్మికుల కుటుంబాలను కూడా ప్రభుత్వం పరామర్శించలేదని అన్నారు. ఇటీవల ఈవీ ఆటోల ద్వారా "ఫస్ట్ మైల్ టు లాస్ట్ మైల్" సేవల కోసం ప్రైవేట్ అగ్రిగేటర్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం ఆటో కార్మికుల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈవీ ఆటోలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వస్తే వేలాది ఆటో కార్మికుల జీవితం సంక్షోభంలో పడుతుందన్నారు. రాష్ట్రంలోని ఆటో కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండలానికి చెందిన ఆటో కార్మికులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి
- జిల్లా కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ తొలి సమావేశం
- సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘ చర్చ



**రాజముద్ర న్యూస్, ఆదిలాబాద్:** పార్టీ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నియమించిన పొలిటికల్ అఫైర్స్ కమిటీతొలి సమావేశం జిల్లా కేంద్రంలోని చిలుకూరి లక్ష్మీ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. నూతన డీసీసీ కార్యాలయ నిర్మాణం, మండల కమిటీల ఏర్పాటు, పార్టీ సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైనథ్–బేలా సంయుక్త మార్కెట్ కమిటీ నుంచి బేలను విడదీసి ప్రత్యేక మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రతిపాదించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను స్థానిక ఎమ్మెల్యే తన ఖాతాలో వేసుకోవడం సరికాదని, 'ఇందిరమ్మ' అంటేనే కాంగ్రెస్ పార్టీ గుర్తుకు వస్తుందన్నారు. డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు ఉన్నత విద్య కోసం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో తలమడుగు మండలం కజ్జర్ల గ్రామ శివారులోని 800 ఎకరాల ప్రభుత్వ భూమిలో యూనివర్సిటీ, జేఎన్‌టీయూ కళాశాల ఏర్పాటు చేయాలని పీఏసీ తీర్మానించిందని తెలిపారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. బోథ్ నియోజకవర్గానికి వరప్రదాయినిగా భావిస్తున్న కుప్టి ప్రాజెక్టు జీఓ నంబర్లు 18, 34లను సవరించి నీటి నిల్వ సామర్థ్యాన్ని 6.5 టీఎంసీలకు పెంచి సాగు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టుల భర్తీతో పాటు సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను భాగస్వాములను చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. అలాగే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణ కోసం ప్రజా ప్రభుత్వం రూ.2వేల కోట్లు కేటాయించిందని, ఆదిలాబాద్–ఆర్మూర్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరిస్తోందని అన్నారు. ఈ సమావేశంలో పీఏసీ సభ్యులు మాజీ ఎంపీ సోయం బాపురావు, ఆడే గజేందర్, మల్లెపూల నర్సయ్య, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సాజిద్ ఖాన్, అల్లూరి సంజీవరెడ్డి, దిగంబర్ రావు పాటిల్, మల్లెపూల సత్యనారాయణ, అల్లూరి అశోక్ రెడ్డి, కొంరం కోటేష్, బండారి అనూష సతీష్, అడ్డి భోజా రెడ్డి, ముడుపు దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

- సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట ఐఎన్టీయూసీ మహాధర్నా





**రాజముద్ర న్యూస్, సత్తుపల్లి:** సత్తుపల్లిలోని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట శనివారం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఐఎన్టీయూసీ నాయకులు తీగల క్రాంతికుమార్, బి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ, జేవీఆర్ సీహెచ్‌పీ, జేవీఆర్ డిస్పెన్సరీ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న బొగ్గు బ్లాకల వేలంలో మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సింగరేణి జీఎం చింతల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. బి. కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సింగరేణి వెన్నెముకగా నిలుస్తోందని అన్నారు. 137 సంవత్సరాల అనుభవంతో బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని బొగ్గు బ్లాకలను సింగరేణికే కేటాయించాలని కోరారు. తాడిచర్ల–2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి ద్వారా నిర్వహిస్తే స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గతంలో ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన కొన్ని బొగ్గు బ్లాకలలో ఇప్పటివరకు మైనింగ్ ప్రారంభం కాలేదని గుర్తుచేశారు. సింగరేణి అనుభవం, సాంకేతిక సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బొగ్గు బ్లాకలను సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు నాగ ప్రకాష్, మురళీకృష్ణ, షట్రక్ బాబు, పొట్టి కిరణ్, సుదర్శన్, నజీర్, యశ్వంత్ రెడ్డి, వేణునాథ్, సీతారామరాజు, షణ్ముఖచారి, నాగేష్, నాగేశ్వరరావు తదితరులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నీరజ్‌కు రజతం.. యశ్‌వీర్‌కు కాంస్యం

- **జావెలిన్ త్రోలో శ్రీలంక అథ్లెట్ పతిరగేకు స్వర్ణం**
- **ఒకే ఈవెంట్‌లో భారత్ ఖాతాలో రెండు పతకాలు**
- **వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో యశ్‌వీర్ మెరిసాడు**
- **డిఫెండింగ్ ఛాంపియన్ అర్షద్ నదీమ్‌కు నిరాశ**

**గ్లాస్గో, ఆగస్టు 1**



కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలిన్ త్రోలో భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. ఈ సీజన్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన చేసినప్పటికీ స్వర్ణాన్ని అందుకోలేకపోయాడు. అదే ఈవెంట్‌లో మరో భారత అథ్లెట్ యశ్‌వీర్ సింగ్ కాంస్య పతకం సాధించడంతో భారత్‌కు ఒకే విభాగంలో రెండు పతకాలు దక్కాయి. ఫైనల్లో నీరజ్ తన రెండో ప్రయత్నంలోనే 85.83 మీటర్లు విసిరి రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. అయితే శ్రీలంకకు చెందిన ఆర్.టి. పతిరగే 89.75 మీటర్లతో సంచలన ప్రదర్శన చేసి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. దీంతో నీరజ్‌కు కామన్వెల్త్ గేమ్స్‌లో రెండో పతకం లభించింది. 2018 గోల్డ్ కోస్ట్ క్రీడల్లో స్వర్ణం గెలిచిన అతడు, గాయం కారణంగా 2022 పోటీలకు దూరమైన సంగతి తెలిసిందే.

భారత్‌కు చెందిన యశ్‌వీర్ సింగ్ చివరి ప్రయత్నంలో అద్భుతంగా రాణించాడు. ఆరో ప్రయత్నంలో 85.41 మీటర్లు విసిరి తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేస్తూ కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. నీరజ్ మార్కుకు కేవలం 42 సెంటీమీటర్ల దూరంలో నిలిచిన యశ్‌వీర్, చివరి ప్రయత్నంతో పతకాల రేసులోకి దూసుకొచ్చి అందరి ప్రశంసలు అందుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత, డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ 77.41 మీటర్లతో తొమ్మిదో స్థానంలో నిలిచి నిరాశపరిచాడు. మరో భారత అథ్లెట్ రోహిత్ యాదవ్ 81.56 మీటర్లతో ఏడో స్థానాన్ని దక్కించుకున్నాడు. నీరజ్, యశ్‌వీర్ సాధించిన పతకాలతో కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ పతకాల వేటను మరింత బలోపేతం చేసింది.

## గాయం భయం వెంటాడినా దేశానికి పతకం అందించా: నీరజ్ చోప్రా

- **ప్రతి త్రోకు ముందు ఒత్తిడిని ఎదుర్కొన్నానన్న భారత స్టార్**
- **రజతంతో అంతర్జాతీయ వేదికపై విజయవంతమైన పునరాగమనం**
- **పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తో మరింత మెరుగైన ప్రదర్శన లక్ష్యం**
- **కామన్వెల్త్‌లో సీజన్ అత్యుత్తమ త్రో నమోదు**

**గ్లాస్గో, ఆగస్టు 1**


కామన్వెల్త్ గేమ్స్-2026లో రజత పతకం సాధించిన భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా తన ప్రదర్శన వెనుక ఉన్న మానసిక ఒత్తిడిని వెల్లడించాడు. గాయం పూర్తిగా నయం కాకపోవడంతో ప్రతి త్రోకు ముందు ఆందోళన కలిగేదని, అయినప్పటికీ ఆ భయాన్ని అధిగమించి దేశానికి పతకం అందించడం సంతోషంగా ఉందని తెలిపాడు. పురుషుల జావెలిన్ త్రో ఫైనల్లో నీరజ్ తన సీజన్‌లో అత్యుత్తమంగా 85.83 మీటర్లు విసిరి రజత పతకాన్ని సొంతం చేసుకున్నాడు. శ్రీలంక అథ్లెట్ రుమేశ్ తరంగా పతిరాగే 89.75 మీటర్ల త్రోతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా, మరో భారత అథ్లెట్ యశ్‌వీర్ సింగ్ 85.41 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో కాంస్య పతకాన్ని అందుకున్నాడు. పోటీ అనంతరం మాట్లాడిన నీరజ్ తన పునరాగమనం ఆశాజనకంగా సాగుతోందని పేర్కొన్నాడు. చలి వాతావరణంలో తన ఆటతీరు కొంత ప్రభావితమవుతుందని నవ్వుతూ చెప్పిన అతడు, మరోసారి పతకాల వేదికపై నిలవడం ప్రత్యేక ఆనందాన్ని ఇచ్చిందన్నాడు. గత కొంతకాలంగా చేసిన కృషికి ఇప్పుడు ఫలితం కనిపిస్తోందని తెలిపాడు. గాయం కారణంగా ప్రతి ప్రయత్నంలోనూ శరీరాన్ని జాగ్రత్తగా నియంత్రించాల్సి వచ్చిందని నీరజ్ వివరించాడు. పూర్తిస్థాయి ఫిట్‌నెస్ ఉంటే మరింత ధైర్యంగా పోటీ పడగలమని, కానీ గాయం ఉన్నప్పుడు ప్రతి కదలికలోనూ అప్రమత్తంగా ఉండాల్సి వస్తుందని చెప్పాడు. వేగాన్ని అదుపులో ఉంచుకుంటూనే మంచి త్రో చేయడానికి ప్రయత్నించానని వెల్లడించాడు. ఫైనల్లో తనకు కూడా ఒక్క ప్రయత్నమే అత్యుత్తమంగా సఫలమైందని నీరజ్ తెలిపాడు. మిగతా త్రోలలో ఆశించిన ఫలితం రాలేదని, స్వర్ణ విజేత పతిరాగే కూడా ఒక అద్భుతమైన త్రోతోనే విజయాన్ని అందుకున్నాడని గుర్తుచేశాడు. ఇక ముందు జరిగే అంతర్జాతీయ పోటీల్లో పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తో మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వడమే తన లక్ష్యమని స్పష్టం చేశాడు.



## అంతర్జాతీయ కబడ్డీ ప్లేయర్ భార్య ఆత్మహత్య

- **వేధింపుల వల్లేనని ఆరోపణలు!**

**'స్పోర్ట్స్ డెస్క్:**



అంతర్జాతీయ కబడ్డీ ప్లేయర్ భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన హరియాణాలో చోటుచేసుకుంది. కబడ్డీ ప్లేయర్ షీలు బల్హారా భార్య ముస్కాన్ (23) బలవన్మరణానికి పాల్పడింది. రోహతక్‌లోని మెహమ్ ప్రాంతానికి చెందిన ముస్కాన్(Muskan)కు 2023లో షీలుతో వివాహమైంది. గతేడాది వీరికి కుమారుడు జన్మించాడు. శుక్రవారం సాయంత్రం ఇంట్లో ముస్కాన్ ఆత్మహత్య చేసుకుంది.

**ఒక రోజు ముందు..**

ముస్కాన్ ఆత్మహత్యకు ముందు రోజు తన సోషల్ మీడియాలో పంజాబీ సాంగ్‌తో ఓ రీల్‌ను పోస్టు చేసింది. దీనికి, ఆత్మహత్యకు ఏమైనా సంబంధం ఉందా..? అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ముస్కాన్ కుటుంబ సభ్యులు మాత్రం వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుందని ఆరోపిస్తూ షీలు (Sheelu Balhara) ఇంటి ముందు ఆందోళన చేశారు. బల్హారాతోపాటు అతడి కుటుంబ సభ్యుల నుంచి స్టేట్‌మెంట్లు తీసుకున్నట్లు రోహతక్ ఎస్పీ గౌరవ్ రాజ్‌పురోహిత్ వెల్లడించారు.

## "సైనికుల త్యాగాలను మరిచావా?"..

- **పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమాను కౌగిలించుకున్న జెమిమా.. ట్రోల్స్ వర్షం!**

**లండన్, ఆగస్టు 1**





పాకిస్థాన్ మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ ఫాతిమా సనాను భారత స్టార్ క్రికెటర్ జెమిమా రోడ్రిగ్స్ కౌగిలించుకుంది. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఒక్క ఘటనతో భారత స్టార్ క్రికెటర్ జెమిమా వివాదంలో చిక్కుకుంది. భారత్‌పాకిస్థాన్ దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో ఆసియా కప్ 2025, టీ20 ప్రపంచకప్ 2026తో పాటు యు19, మహిళల మ్యాచ్‌లలో భారత ఆటగాళ్లు పాకిస్థాన్ క్రీడాకారులతో 'నోహ్యాండ్‌షేక్' విధానాన్ని పాటిస్తూ వస్తున్నారు. అయితే ది హండ్రెడ్ లీగ్‌లో జెమిమా, ఫాతిమాను ఆలింగనం చేసుకోవడంపై మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. సౌతాంప్టన్ వేదికగా జరిగిన మ్యాచ్ ముగిశాక ఇద్దరూ ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ దృశ్యాలు నెట్టింట వైరల్ కావడంతో నెటిజన్ల మధ్య పెద్ద ఎత్తున వాదనలు మొదలయ్యాయి. "సైనికుల త్యాగాలను మరిచావా?" అంటూ తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. దేశ సైనికుల త్యాగాలను విస్మరించి ఇలా హద్దులు మీరడం సరికాదని కొందరు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, ఇది ఐసీసీ టోర్నమెంట్ కాదని, క్రీడలను రాజకీయాలతో ముడిపెట్టవద్దని మరికొందరు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. విదేశీ లీగ్‌లలో ఇండియన్ యాజమాన్యాల ఫ్రాంచైజీలు పాక్ ప్లేయర్లపై నిషేధం విధించవచ్చనే ప్రచారం జరిగినప్పటికీ, సన్‌రైజర్స్ లీడ్స్ జట్టు పాకిస్థాన్ ప్లేయర్ అబ్రార్ అహ్మద్‌ను ఎంపిక చేయడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ సైతం తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఇక, ఇది బీసీసీఐ పరిధిలోని మ్యాచ్ కాకపోవడంతో జెమీమా నిబంధనలను పక్కనపెట్టి ఉండవచ్చని తెలుస్తోంది.

ఈ వివాదం పక్కన పెడితే, మైదానంలో జెమిమా తన అద్భుత ప్రదర్శనతో మెరిసింది. బర్మింగ్‌హామ్ ఫినిక్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సదర్న్ బ్రేవ్ తరఫున ఆడిన జెమిమా 18 బంతుల్లో 28 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడింది. దీంతో సదర్న్ బ్రేవ్ నిర్ణీత బంతుల్లో 140/3 భారీ స్కోరు సాధించింది. అనంతరం 141 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బర్మింగ్‌హామ్ ఫినిక్స్ జట్టుకు ఓపెనర్లు డావినా పెరిన్ (52), టామీ బ్యూమోంట్ (22) తొలి వికెట్‌కు 73 పరుగుల భాగస్వామ్యాన్ని అందించి మంచి శుభారంభం ఇచ్చారు. అయితే ఈ జోడీ నిష్క్రమించిన తర్వాత బ్రేవ్ బౌలర్లు మ్యాచ్‌ను తమవైపు తిప్పుకున్నారు. లారెన్ బెల్, సారా గ్లెన్ వరుసగా వికెట్లు తీసి ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టారు. కెప్టెన్ సోఫీ మోలినెక్స్ (2/24), లారెన్ బెల్ (1/16) కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఫినిక్స్ జట్టు 116/5 పరుగులకే పరిమితమైంది. ఎల్లిస్ పెర్రీ 16 పరుగులతో, ఫాతిమా సనా 5 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. చివరికి సదర్న్ బ్రేవ్ 24 పరుగుల తేడాతో విజయం సాధించి, టోర్నీలో వరుసగా నాలుగో గెలుపుతో తమ విజయపరంపరను కొనసాగించింది.

## వైభవ్ సూర్యవంశీకి అసలైన పరీక్ష..

- **సిక్సర్లు కొట్టడం కాదు.. ఇక నిలకడ ఆడాలి!**

**స్పోర్ట్స్ డెస్క్:**



టీ20, వన్డే క్రికెట్‌లో (వైట్ బాల్) బౌలర్లకు దడ పుట్టిస్తున్న యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి ఈ రాబోయే డొమెస్టిక్ సీజన్ అత్యంత కీలకంగా మారనుంది. రెడ్ బాల్ క్రికెట్ (డే మ్యాచ్) లో ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన ఈ డాషింగ్ ఎడమచేతి వాటం ఓపెనర్‌కు అసలైన సవాల్ ఎదురు కానుంది. కేవలం సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడటమే కాకుండా సుదీర్ఘ సమయం క్రీజులో నిలబడి ఇన్నింగ్స్‌ను నిర్మించే సామర్థ్యం కూడా ఉందని నిరూపించుకోవాల్సిన సమయం వచ్చింది. భారత క్రికెట్‌లో సరికొత్త ఆశాకిరణంగా ఉద్భవించిన వైభవ్ సూర్యవంశీపై రాబోయే దులీప్ ట్రోఫీలో అందరి కళ్లు నిలిచాయి. సెలెక్టర్లు ఒక పెద్ద సాహసమే చేస్తూ ఏకంగా జట్టు వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించారు. రెడ్ బాల్ ఫార్మాట్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ టోర్నీలో వైభవ్ ప్రదర్శన అతని భవిష్యత్ టెస్టు కెరీర్‌ను నిర్దేశించనుంది.

**రణజీ ట్రోఫీలో సాగిన ప్రయాణం:**

బీహార్ తరపున ఆడే వైభవ్ సూర్యవంశీ, జనవరి 2024లో ముంబైపై కేవలం 12 ఏళ్ల చిన్న వయస్సులోనే రణజీ డెబ్యూ చేసి చరిత్ర సృష్టించాడు. అయితే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇప్పటివరకు అతని ప్రయాణం అంత సాఫీగా సాగలేదు. రెడ్ బాల్‌ను ఎదుర్కొంటూ క్రీజులో నిలదొక్కుకోవడానికి అతను తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. రణజీ ట్రోఫీలో మేఘాలయపై చేసిన 93 పరుగులే అతని అత్యధిక స్కోరు. ఇప్పటివరకు ఈ ఫార్మాట్‌లో సెంచరీ సాధించలేదు. ఆడిన 8 రణజీ మ్యాచ్‌లలో కేవలం 17.25 సగటుతో 207 పరుగులు మాత్రమే చేశాడు. రణజీల్లో తక్కువ సగటుతో ఇబ్బంది పడుతున్నప్పటికీ, పరిమిత ఓవర్ల క్రికెట్‌లో (వన్డేలు, టీ20లు) మాత్రం వైభవ్ బ్యాట్ నిప్పులు చెరుగుతోంది. ఐపీఎల్ 2026 లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన వైభవ్, 16 మ్యాచ్‌లలో 237.30 భారీ స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 776 పరుగులు సాధించి 'ఆరెంజ్ క్యాప్' దక్కించుకున్నాడు. ఇప్పటికే టీమిండియా తరపున టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన అతను, లిస్ట్‌ఎ (వన్డే) మ్యాచ్‌లలో కూడా 43.88 సగటుతో 564 పరుగులు సాధించాడు.

**రెడ్ బాల్ ఎందుకు అసలైన పరీక్ష?**

చిన్న ఫార్మాట్‌లలో పరుగులు సాధించడం వైభవ్‌కు వెన్నతో పెట్టిన విద్య. కానీ ఐదు రోజుల సుదీర్ఘ మ్యాచ్ పూర్తిగా భిన్నమైన మానసిక పరిపక్వతను కోరుకుంటుంది. దులీప్ ట్రోఫీలో దేశంలోనే అత్యుత్తమ, అనుభవజ్ఞులైన పేసర్లు నిలకడైన లైన్ అండ్ లెంగ్త్‌తో దాడి చేయనున్నారు. ఇక్కడ వైభవ్ తన సహజ సిద్ధమైన దూకుడును కాస్త తగ్గించుకుని, జాగ్రత్తగా ఆడుతూ క్రీజులో ఎక్కువ సమయం గడిపే సహనాన్ని చూపించాల్సి ఉంటుంది. ఇక, వైభవ్ సూర్యవంశీకి ఈ దులీప్ ట్రోఫీ కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదు, అతని టెస్టు కెరీర్‌కు అతిపెద్ద 'టర్నింగ్ పాయింట్'. వైస్ కెప్టెన్సీ బాధ్యతల ఒత్తిడి, నిరూపించుకోవాలనే కసి అతనిలోని అసలైన రెడ్ బాల్ క్రికెటర్‌ను బయటకు తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇక్కడ గనుక కొన్ని భారీ, మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ఆడితే, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అతని పాత రికార్డులు వెనక్కి పోయి, భారత టెస్టు జట్టులో చోటు కోసం అతని దావా అత్యంత బలంగా మారుతుంది.

## ప్రీతి పంచ్‌లకు కెనడా బాక్సర్ చిత్తు..

- **కామన్వెల్త్ లో భారత్‌కు స్వర్ణం**
- **మహిళల 54 కేజీల విభాగంలో ఏకపక్ష విజయం**
- **ఫైనల్లో డెల్గాడోపై 5-0తో ఆధిపత్య ప్రదర్శన**
- **నాక్‌డౌన్‌తో ఆకట్టుకున్న భారత బాక్సర్**
- **భారత్ పతకాల సంఖ్య 24కు చేరిక**

**గ్లాస్గో, ఆగస్టు 1**



కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ ప్రీతి స్వర్ణ పతకం సాధించి దేశానికి మరో గర్వకారణంగా నిలిచింది. మహిళల 54 కేజీల బాక్సింగ్ విభాగం ఫైనల్లో కెనడాకు చెందిన ఎస్.ఎస్. డెల్గాడోపై 50తో ఘన విజయం సాధించి పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. పోటీ ఆరంభం నుంచే ప్రీతి పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. పదునైన పంచ్‌లు, చురుకైన కదలికలతో ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టింది. మూడు రౌండ్లలోనూ ఐదుగురు జడ్జిలు 109 చొప్పున ప్రీతికే పాయింట్లు కేటాయించడంతో ఆమె ప్రదర్శన ఎంత ఏకపక్షంగా సాగిందో స్పష్టమైంది. పోరు మధ్యలో డెల్గాడోను ఒకసారి నాక్‌డౌన్ చేయడం కూడా మ్యాచ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దూకుడైన ఆటతీరుతో పాటు వ్యూహాత్మకంగా అవకాశాలను వినియోగించుకున్న ప్రీతి ప్రత్యర్థికి కోలుకునే అవకాశం ఇవ్వలేదు. ఫుట్‌వర్క్, కాంబినేషన్ పంచ్‌లతో ప్రతి రౌండ్‌లోనూ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ స్వర్ణ పతకాన్ని ఖాయం చేసుకుంది. ఈ విజయంతో కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ పతకాల సంఖ్య 24కు చేరింది. ఇప్పటివరకు భారత్ ఖాతాలో 6 స్వర్ణాలు, 12 రజతాలు, 6 కాంస్య పతకాలు చేరగా, పతకాల పట్టికలో తొమ్మిదో స్థానానికి చేరుకుంది. బాక్సింగ్‌లో భారత క్రీడాకారుల నిలకడైన ప్రదర్శన కొనసాగుతుండగా, ప్రీతి స్వర్ణ విజయం భారత జట్టుకు మరింత ఉత్సాహాన్ని నింపింది.

## తండ్రి చనిపోయి 7 నెలలు... కూతురు తెచ్చిన గోల్డ్ దేశాన్నే కదిలించింది!

**స్పోర్ట్స్ డెస్క్ :**



ఒక చిన్న మట్టి ఇల్లు... రోజంతా సైకిళ్లు బాగు చేస్తే వచ్చే మూడు వందల రూపాయలు... అంతే ఆ కుటుంబానికి ప్రపంచం. కానీ ఆ తండ్రి కళ్లలో మాత్రం తన కూతురి కోసం కోట్ల విలువ చేసే ఒక కల ఉండేది. ఆ కల పేరు అస్మితా దే. ఆ తండ్రి కూతురు మెడలో బంగారు పతకం చూడాలని జీవితమంతా పోరాడాడు. కానీ విధి మాత్రం ఆ రోజు వచ్చే వరకు అతన్ని బతకనివ్వలేదు.

త్రిపురలోని ఓ చిన్న గ్రామానికి చెందిన అస్మితా దే...కామన్వెల్త్ గేమ్స్ మహిళల 48 కిలోల జూడో విభాగంలో బంగారు పతకం గెలిచి చరిత్ర సృష్టించింది. కామన్వెల్త్ గేమ్స్‌లో జూడోలో భారత్‌కు తొలి స్వర్ణ పతకం అందించిన క్రీడాకారిణిగా నిలిచింది. కానీ ఆ విజయాన్ని చెప్పాలని ఆమె ఎక్కువగా కోరుకున్న వ్యక్తి... ఈ లోకంలో లేడు.

ఏడు నెలల క్రితం ఆమె తండ్రి బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించాడు. రోజుకు కేవలం మూడు వందల రూపాయలు సంపాదించే సైకిల్ మెకానిక్. అయినా తన కూతురి కలలకు ఎప్పుడూ పేదరికం అడ్డుగా నిలవనివ్వలేదు. మోకాలి గాయం వల్ల కెరీర్ ప్రమాదంలో పడినప్పుడు, తన దగ్గర ఉన్నదంతా ఖర్చు చేసి ఢిల్లీకి తీసుకెళ్లి చికిత్స చేయించాడు. మందులు కొనిపెట్టాడు. తన కూతురు మళ్లీ జూడో మ్యాట్‌పై నిలబడాలని చివరి వరకు పోరాడాడు. కానీ తండ్రి మరణంతో అస్మితా ప్రపంచమే కూలిపోయింది. తనకు అండగా నిలిచిన మనిషి లేకపోవడంతో తన కల కూడా ముగిసిపోయిందని అనుకుంది. అలాంటి సమయంలో తల్లి చెప్పిన ఒక్క మాట ఆమె జీవితాన్ని మళ్లీ నిలబెట్టింది. అంత్యక్రియలు జరిగిన పది రోజులకే... "నిన్ను ఈరోజు ఆపితే నీ నాన్న కలను నేనే చంపినట్టవుతుంది. మళ్లీ ప్రాక్టీస్‌కు వెళ్లు" అని ధైర్యం చెప్పింది. ఆ మాటలతో అస్మితా భోపాల్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్రానికి తిరిగి వెళ్లింది. కామన్వెల్త్ గేమ్స్ దగ్గరపడే కొద్దీ ఆందోళన పెరిగింది. ఎన్నో రాత్రులు నిద్రపట్టలేదు. తెల్లవారుజామున ఐదున్నరకే లేచి సాధనకు వెళ్లేది. తమ్ముడు ఎంతో ఇష్టంగా తీసుకొచ్చిన 'లౌంగ్ లట్టా' అనే స్వీట్ ఫ్రిజ్‌లో కనిపించిన ప్రతిసారీ తినాలనిపించినా... లక్ష్యం గుర్తుకొచ్చి తన కోరికను అదుపు చేసుకుంది. చివరకు ఆ త్యాగాలన్నీ ఒక్క బంగారు పతకంగా మారాయి. కామన్వెల్త్ గేమ్స్ వేదికపై స్వర్ణం గెలిచిన ఆ క్షణంలో... భారత జూడో చరిత్ర కొత్త అధ్యాయం ప్రారంభమైంది. కానీ ఆ మెడల్ మెరుపు వెనుక కనిపించని మరో బంగారం ఉంది. అది ఒక పేద తండ్రి నమ్మకం... ఒక తల్లి ధైర్యం... ఒక కూతురు వదులుకోని కల. కొన్నిసార్లు చరిత్రను రాసేది డబ్బు కాదు... తల్లిదండ్రుల త్యాగం, పిల్లల పట్టుదల. అదే అస్మితా దే కథ.

## పాకిస్థాన్‌తో తలపడనున్న ఇండియా..

- **హై-వోల్టేజ్ పోరుకు వేళాయె..**
- **నేడు ఏషియన్ లెజెండ్స్ లీగ్-2026 లీగ్ లో దాయాది జట్టుతో పోరు**

**స్పోర్ట్స్, డెస్క్ :**

ఏషియన్ లెజెండ్స్ లీగ్ 2026 టోర్నీలో భాగంగా ఆగస్టు 2, ఆదివారం నాడు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్, పాకిస్థాన్ సమరం జరగనుంది. ఇండియన్ రాయల్స్, పాకిస్థాన్ పాంథర్స్ జట్ల మధ్య జరిగే ఈ ఆరో మ్యాచ్ జాంబియాలోని లుసాకాలో ఉన్న లోటస్ స్పోర్ట్స్ క్లబ్ గ్రౌండ్‌లో జరగనుంది. భారత కాలమానం ప్రకారం ఈ హైవోల్టేజ్ పోరు సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమవుతుంది. క్రికెట్ ప్రేమికులు ఈ మ్యాచ్‌ను టీవీలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానళ్లలో, అలాగే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో ఫ్యాన్‌కోడ్ యాప్, వెబ్‌సైట్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించవచ్చు. ఇండియన్ రాయల్స్ జట్టు శిఖర్ ధావన్ కెప్టెన్సీలో దినేష్ కార్తీక్, సురేష్ రైనా, హర్భజన్ సింగ్, యూసుఫ్ పఠాన్, అంబటి రాయుడు, రిషి ధావన్, స్టువర్ట్ బిన్ని వంటి నక్షత్ర స్థాయి ఆటగాళ్లతో ఎంతో బలంగా మైదానంలోకి దిగుతోంది. తమ తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టైగర్స్ జట్టును 19 పరుగుల తేడాతో ఓడించి ఇండియన్ రాయల్స్ విజయంతో బోణీ కొట్టింది. మరోవైపు.. మహమ్మద్ హఫీజ్ సారథ్యంలో ఉమర్ అక్మల్, షోయబ్ మాలిక్, వహాబ్ రియాజ్, సోహైల్ తన్వీర్, సైద్ అజ్మల్ వంటి వెటరన్ ఆటగాళ్లతో కూడిన పాకిస్థాన్ పాంథర్స్ జట్టు తమ మొదటి మ్యాచ్‌లో ఏషియన్ స్టార్స్ చేతిలో 85 పరుగుల భారీ తేడాతో పరాజయం పాలైంది. దీంతో ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి టోర్నీలో తిరిగి పుంజుకోవాలని పాకిస్థాన్ జట్టు తీవ్రంగా శ్రమిస్తోంది. ఆసియా ఖండానికి చెందిన రిటైర్డ్ దిగ్గజ క్రికెటర్లు పాల్గొంటున్న ఏషియన్ లెజెండ్స్ లీగ్ సీజన్ 2 జూలై 30న ప్రారంభమై ఆగస్టు 10న ముగియనుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 19 టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. మైదానంలో మళ్లీ పాత రోజులను గుర్తుచేస్తూ తలపడనున్న భారత్‌పాకిస్థాన్ జట్ల పోరు ఈ లీగ్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండటంతో ఇరు దేశాల అభిమానులలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



## పెళ్లి చుట్టూ సాగే కథతో
# క్రేజీ కల్యాణం

ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం 'క్రేజీ కల్యాణం'. భద్రప్ప గాజుల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను శనివారం చిత్ర యూనిట్ విడుదల చేసింది. నవ్వులు, భావోద్వేగాలు, ఊహించని మలుపులతో కూడిన ఈ టీజర్, ఒక పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకులకు అందిస్తామని హామీ ఇస్తోంది. టీజర్ ప్రారంభంలో.. తండ్రి పాత్రలో నటిస్తున్న డాక్టర్ నరేశ్, తన కూతురు కీర్తి (అనుపమ) పెళ్లిని ఎంత ఘనంగా చేయాలనుకుంటున్నారో ప్రేమగా చెబుతారు. "నీ పెళ్లిని అంగరంగ వైభవంగా జరిపిస్తా" అంటూ ఆయన చెప్పే మాటలు ఆకట్టుకుంటాయి. అయితే, తండ్రి ఆశలకు భిన్నంగా కీర్తికి వేరే ప్రణాళికలు ఉన్నట్టు తెలుస్తోంది. "నీ కొడుకు ఒక్కడే మొండివాడు అనుకుంటున్నావా? నాలోనూ అదే రక్తం ప్రవహిస్తోంది" అని నానమ్మతో అనుపమ చెప్పే డైలాగ్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. తన అన్నకు తన పెద్దల్లుడి కంటే దరిద్రుడైన అల్లుడు రావాలని నరేశ్ దేవుడికి మొక్కుకోవడం, మంచంపై పడుకున్న వ్యక్తిపై




అనుపమ కారం చల్లడం వంటి సన్నివేశాలు కడుపుబ్బ నవ్విస్తున్నాయి. మొత్తం మీద ఈ టీజర్ ఒక క్రేజీ వెడ్డింగ్ సెలబ్రేషన్‌ను తెరపై చూపిస్తుందనే అంచనాలను పెంచింది. ఈ చిత్రంతో భద్రప్ప గాజుల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యారో సినిమాస్ పతాకంపై నిర్మిస్తున్న ఈ సినిమాలో నరేశ్, తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్ ఉద్దేమరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సురేశ్ బొబ్బిలి సంగీతం అందిస్తుండగా, శ్యామ్ దూపాటి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# కొరియన్ కనకరాజు ట్రైలర్ విడుదల

వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితిక నాయక్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం మూవీ ట్రైలర్‌ను విడుదల చేసింది. థ్రిల్, హాస్యం, హారర్ అంశాలను మేళవించి మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. సత్య కీలక పాత్ర పోషిస్తున్న ఈమూవీకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. కొరియన్ కనకరాజు పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. తాజా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ సినిమా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. అనంతపురానికి చెందిన ఓ సాధారణ యువకుడు, కొరియన్ మాఫియా ప్రపంచం మధ్య జరిగే ఆసక్తికర పరిణామాలే కథకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను దర్శకుడు మేర్లపాక గాంధీ వినోదాత్మకంగా రూపొందించినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ బాడీ లాంగ్వేజ్‌తో అలరిస్తూనే, మరోవైపు కొరియన్ మాఫియా డాన్ పాత్రలో స్టైలిష్ లుక్, స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. రెండు పాత్రలకు భిన్నమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మేకోవర్‌తో వరుణ్ తేజ్ చూపించిన వైవిధ్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌లో నటుడు సత్య చెప్పిన పంచ్ డైలాగులు నవ్వులు పూయిస్తున్నాయి. ఆయన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ట్రైలర్‌ను చూసిన ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. హీరోయిన్ రిథికా నాయక్ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు మంచి ఆదరణ పొందగా, ట్రైలర్‌లో ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా యాక్షన్, హారర్ సన్నివేశాల్లో థమన్ సంగీతం సినిమాకు అదనపు బలంగా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, సెట్స్, సాంకేతిక నాణ్యత సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలియజేస్తున్నాయి.ఆగస్టు 7న




ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'కొరియన్ కనకరాజు' ఇప్పటికే మంచి పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌లతో కూడిన పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# జూలో రెండు జంతువులను దత్తత తీసుకున్న అన్నా కొణిదెల






ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల (అన్నా లెజినోవా) మరోసారి తన సేవా దృక్పథంతో ప్రశంసలు అందుకుంటున్నారు. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్న ఆమె.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తనకున్న గౌరవాన్ని తరచూ పంచుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు.రష్యాలో జన్మించినప్పటికీ భారతీయ ఆచారాలను పాటిస్తూ పూజలు, పండుగలు, కుటుంబ వేడుకల్లో సంప్రదాయ దుస్తులతో కనిపించే అన్నా కొణిదెలకు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి ఆదరణ ఉంది. ఇప్పుడు ఆమె తీసుకున్న మరో నిర్ణయం అందరి ప్రశంసలను అందుకుంటోంది. తాజాగా అన్నా కొణిదెల హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని రెండు జంతువులను దత్తత తీసుకున్నారు. అందులో ఒకటి ఆసియా ఏనుగు, మరొకటి రాయల్ బెంగాల్ టైగర్. ఈ జంతువుల ఆహారం, వైద్య సంరక్షణతో పాటు ఇతర నిర్వహణ ఖర్చులను ఇకపై ఆమె భరిస్తారని సమాచారం. జూ పార్క్‌లో ఆయా జంతువుల వద్ద అన్నా కొణిదెల దత్తత తీసుకున్నట్లు ప్రత్యేక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇంతకుముందు పవన్ కళ్యాణ్ కూడా విశాఖపట్నం జూలో జిరాఫీలను దత్తత తీసుకుని జంతు సంరక్షణకు తన వంతు సహకారం అందించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో అన్నా కొణిదెల కూడా ముందుకు రావడం అభిమానులను ఆకట్టుకుంటోంది.




# టాక్సిక్ ట్రైలర్ 8న గ్రాండ్‌గా విడుదల

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ వరల్డ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్డేట్ అందించారు. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, ఒక సరికొత్త పోస్టర్ ను విడుదల చేసి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. గీతూ మోహన్ దాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే సినీ వర్గాలలో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. రీసెంట్ గా రామాయణ ప్రాజెక్ట్ తో పాటు రావణాసురుడి పాత్రలో యష్ గెటప్ మరియు ప్రెజెన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమా కంటే ముందే బాక్సాఫీస్ ముందుకు రాబోతున్న 'టాక్సిక్' తో యష్ ఏ స్థాయిలో విధ్వంసం సృష్టిస్తాడనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తాజాగా విడుదల చేసిన బ్లాక్ అండ్ వైట్ పోస్టర్ సినిమా మూడ్ ఏంటో స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ పోస్టర్ తో పాటు మేకర్స్ అనౌన్స్ చేసిన వివరాల ప్రకారం, ఈ భారీ బ్జడెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా ట్రైలర్‌ను వచ్చే ఆగస్టు 8 న అత్యంత గ్రాండ్ గా లాంచ్ చేయనున్నారు. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి వంటి స్టార్ హీరోయిన్లు, నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ (మరియు మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్సంయుక్తంగా అత్యంత భారీ బ్జడెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇక కేజీఎఫ్ లాంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత కేవీఎన్ ప్రొడక్షన్స్ తో యష్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి.



Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com